


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 24 సెప్టెంబర్ 2025

పేజీలు 14


నెల రోజుల క్రితం ముదిగుబ్బకు చెందిన యువతి, సవేరా,ఆసుపత్రిలో అనుమానాస్పద మృతి!

కిమ్స్ సవేరా ఆసుపత్రిలో బేల్దారిగా పనిచేస్తున్న

మహారాష్ట్ర యువకుడు ప్రమాదవశాత్తు మృతి!!!

ఎవరికి తెలియకుండా కేసు మాఫీ దుప్పటి పంచాయతీ.!!

తాజాగా ధర్మవరం మహిళ మృతదేహానికి చికిత్సలు చేసి మరోసారి వివాదాల్లోకి కిమ్స్ సవేరా ఆసుపత్రి!!

శవానికి చికిత్సలు చేసి రెడ్ హ్యాండెడ్‌గా దొరకడంతో బాధితులకు రూ.లక్ష 16 వేలు, మగ్గం మిషన్ ఇప్పించేలా శవ పంచాయతీ!!!

జిల్లా మెడికల్ అధికారులు నామమాత్రపు ఎంక్వయిరీలు!!



ఎప్పుడూ వివాదాల్లోనే..

# చావేరా ఆసుపత్రి!

కిమ్స్ సవీరా ఆస్పత్రి మాయాజాలం!!

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్

కిమ్స్ సవేరా ఆసుపత్రికి వెళ్తే చావే నా అనే పరిస్థితికి దిగజారింది కిమ్స్ సవేరా ఆసుపత్రి.ఎన్నో సంవత్సరాలుగా చావు కేకలు వినిపిస్తున్న డబ్బు మహిమతో అన్నిటిని మాయ చేస్తూ దుప్పటి పంచాయతీలు చేస్తూ ఆసుపత్రిలో హింసాసుపత్రిగా తయారవుతున్న పరిస్థితి అనంతపురం నగరంలోని కిమ్స్ సవేరా ఆస్పత్రి.. నెల రోజుల క్రితం ముదిగుబ్బకు చెందిన ఓ యువతీ ఆసుపత్రిలోనే నర్సుగా పని చేస్తూ ఉన్నది ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ ఆ యువతి అనుమానాస్పద మృతిగా చనిపోయింది నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటివరకు ఏం జరిగిందో పోలీసులు బయటకి చెప్పని, పరిస్థితి.

మిగతా 3లో

హెచ్ఐవితో జీవిస్తున్న వారందరికీ

## చికిత్స అందించాలి..

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్...



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : హెచ్ఐవి తో జీవిస్తున్న వారందరికీ చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్.ఐ.వి. నియంత్రణ కార్యక్రమాలను పర్యవేక్షించే జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్.ఐ.వితో జీవిస్తున్న వారందరికీ హెచ్ఐవి చికిత్స అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి అంచనాల ప్రకారం జిల్లాలో హెచ్ఐవితో జీవిస్తున్న వారిని అందరిని గుర్తించేందుకు ప్రణాళికలు రూపొందించి, గుర్తించిన వారందరినీ ఏ.ఆర్.టి. కేంద్రాలలో నమోదయ్యేలాగా ప్రోత్సహించి వారందరికీ చికిత్స అందించాలన్నారు. హెచ్ఐవి చికిత్స తీసుకోవడం ద్వారా వారిలో హెచ్ఐవి వైరస్ నియంత్రించబడుతుందని, అందువల్ల

మిగతా 3లో


రాయదుర్గం ఆసుపత్రిలో

## సౌకర్యాలు మెరుగు పరచండి

అసెంబ్లీలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సౌకర్యాలు మెరుగు పరచాలని శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర శాసనసభలో మంగళవారం ఆయన మాట్లాడుతూ... రాయదుర్గం ప్రభుత్వ వైద్యశాల పరిస్థితి గురించి వివరించారు. గత టిడిపి ప్రభుత్వంలో కామినేని శ్రీనివాసరావు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వంద పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించారని గుర్తు చేశారు. అందుకు అనుగుణంగా అదనపు భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించారన్నారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆస్పత్రి గురించి పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా అసంపూర్తిగా ఉన్న భవనాలు పూర్తి చేయాలని విన్నవించారు. ఆసుపత్రికి 22 మంది వైద్యులను కేటాయించగా ప్రస్తుతం కేవలం 6 మంది మాత్రమే ఉన్నారన్నారు. ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు త్వరగా పూర్తి చేయటంతో పాటు ఇతరత్రా మౌలిక వసతులు కల్పించి , పేదల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలని కోరారు.



పెన్నహెూబిలంలో గజలక్ష్మి రూపంలో

## కొలువు దీరిన ఉద్భవ లక్ష్మి అమ్మవారు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలో ప్రసిద్ధ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దిగువున వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు ఆశ్వీయుజ శుద్ధ విదియ మంగళవారం భక్తులకు గజలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఉద్భవలక్ష్మి అమ్మవారిని పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి

మిగతా 3లో




రక్త శిబిరాల ద్వారా ఎంతో రక్తాన్ని తీసుకొనే.. పైసలు నింపుకొనే

## రక్తాన్ని దోచేసి.. కాసులతో జేబులు నింపేసి

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్

అధికారుల అనుమతులు నిల్.. దోచుకోవడం ఫుల్

అధికారుల కళ్ళు కప్పి ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుకు ఇవ్వాల్సిన రక్తాన్ని ఇవ్వకుండా నిర్లక్ష్యం

ఎక్కువగా దొరికే రక్తం ప్రభుత్వ ఆసుపత్రికి... అరుదుగా దొరికేది బ్లడ్ సెంటర్ కు

నిబంధనలకు విరుద్ధంగా వైద్యాధికారులు లేకుండానే రక్త శిబిరాలు ఏర్పాటు

అనుమతులు కొన్ని రక్త శిబిరాలు నిర్వహించడం అనేకం

గోపి చారిటబుల్ బ్లడ్ సెంటర్లో జరుగుతున్న దోపిడీ

నిత్యం వివిధ రూపాలలో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. సరైన సమయానికి రక్తం అందక ఎంతో మంది చనిపోతున్నారు. అలాంటివారికి వెంటనే రక్తాన్ని అందించి ప్రాణాలు పోయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రైవేట్ బ్లడ్ సెంటర్లకు అనుమతి ఇచ్చింది. దీని కొనసాగింపుకు గాను ఎన్నో నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని నిబంధన పెట్టింది. దాంతో రక్త శిబిరాలు నిర్వహించినప్పుడు ఎంతోమంది రక్తదాతలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తాన్ని ఇస్తున్నారు.

మిగతా 3లో

## చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై ఐఈసి క్యాంపెయిన్



కూడేరు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మంగళవారం కలగళ్ల గ్రామంలోని యూత్‌ను గ్రామస్తులను ఉద్దేశించి ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెన్ హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు, క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి ఎయిడ్స్,వ్యాధిఎలావస్తుంది,ఎలా వ్యాపించదు, ఆ వ్యాధి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలా సమాజములో కలసి జీవించాలి.హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్ మాదకద్రవ్యాల అలవాటుకు నో చెప్పండి. అలానే కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ.ఆర్.టి మందులు, ఏపీశాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలానే హెచ్.ఐ.వి, ఎయిడ్స్ కరపత్రాలు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ రాజేశ్వరి,యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో మాజీ ఎంపీ తలారి రంగయ్య



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన మారెమ్మ పండుగ ప్రత్యేక పూజ కార్యక్రమంలో అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య పాల్గొన్నారు. స్థానిక వైసిపి నాయకులు మఠం భీమప్ప కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, సీనియర్ నాయకులు శెట్టూరు తిప్పేస్వామి, వైసీపీ మండల కన్వీనర్ హనుమంతరాయుడుతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమం తరువాత తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హసీనాబీ అతావుల్లా, స్థానిక వైసిపి నాయకులు కలిగులిమి నాగరాజు, లింగప్ప, ఈ రాము, వన్నూర్ రెడ్డి, సర్పంచ్ జగన్, మహిళ నాయకురాలు నాగలక్ష్మి, బేల్దారి రామమూర్తి, శిర్ల మంజునాథ్, సజ్జల శీను, టైలర్ రంగ, గ్రామప్రజలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కోనంపల్లిలో "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్"
### మీ ఆరోగ్యం మీ చేతిలో - డాక్టర్ కార్తీక్ కుమార్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోనంపల్లి గ్రామంలో "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" మరియు 8వ రాష్ట్ర పోషణ మాస కార్యక్రమాలు డాక్టర్ కార్తీక్ రెడ్డి, ఐ సి డి సి సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్యం, పరిశు భ్రత, ఋతుక్రమములో వచ్చే మార్పులు, గురించి మహిళలకు డాక్టర్ తెలిపారు. మహిళలు పరిపూర్ణ ఆరోగ్యంతో ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, పిల్లలకు సమతుల్య ఆహారం, గర్భిణీలకు, రక్తహీనత తొలగించడానికి పోషక ఆహారం గురించి తెలిపి మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందన్నారు. పోషణ మాస కార్యక్రమం కింద ఆకుకూరలు, కాయగూరలు గురించి తెలిపి, అంగన్వాడి సిబ్బంది, మహిళలు ఏర్పాటు చేసిన సాంప్రదాయ వంటకాలు, పచ్చళ్ళు, రాగి, జొన్న, సజ్జ వంటకాలను స్టార్ లో ఉంచడంతో అక్కడ వచ్చిన వారు చూడడం జరిగింది. అలాగే బొమ్మలు కొనకుండా ఇంట్లోనే తయారు చేసుకోవడం గురించి, అంగన్వాడి వర్కర్లు అంగన్వాడీ కేంద్రంలో పేపరు, మట్టి, బట్టలు, కలప చెక్క, రబ్బర్ వంటి వాటితో చిన్న చిన్న బొమ్మలు అనగా మట్టిగుర్రము, ఎద్దు పిచ్చుక అంటూ బొమ్మ తయారు చేసే చూపించాలని తెలిపారు. అనంతరం అక్కడ వచ్చిన వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటరమణ, పద్మావతి, సరోజ, టిడిపి నాయకులు గోవిందరాజులు, వెంకటేష్, భాస్కర్, ఏఎన్ఎంలు పార్వతీ, రుక్మిణి, వనజాక్షి, మధురిమ, సునీత, భవాని, ఎర్రమ్మ, మధుమిత్ర, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలు సుస్థిరాభివృద్ధికి, ప్రజా,అధికారులు భాగస్వామ్యం వహించాలి
### ఎంపీడీవో కొండయ్య.



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: గ్రామాల పురోగతితోనే భారతదేశం దేశ సంపద సాధ్యంనీ సుస్థిర గ్రామీణ పంచాయతీ అభివృద్ధికి లక్ష్యసాధన తో సామాజిక, మౌలిక వసతులు విద్యా వైద్య సుస్థిర అభివృద్ధితో గ్రామ సుపరిపాలనకు సాధ్యపడుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ క్రమంలో మండలం కేంద్రం లో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం గ్రామ సర్పం చుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమీక్ష, అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. పేదరికం లేని, సుస్థిర అభివృద్ధి గ్రామ పంచాయతీలుగా మార్చేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతలు అన్నారు. ప్రభుత్వ సంస్థల ద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ భాగస్వామ్యం వహిస్తూ విద్యా వైద్య ఆరోగ్య పర్యావరణ పరిరక్షణ లో భాగస్వామి వహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో. డిప్యూటీ తాసిల్దార్ విజయలక్ష్మి, 75 వీరాపురం సర్పంచ్ నాగరాజు, బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, ఏపీఎం నారాయణస్వామి, ఏపీవో సురేష్ బాబు, ఏవో నిర్మల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ధనుంజయ, హెల్త్ ఆది బయమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతిలక్ష్మి, సచివాలయ సిబ్బంది ఆయా గ్రామాల్లోని సర్పంచులు ఎంపీటీసీలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి అలంకరణలో జగదాంబ మాత



గుత్తి, మేజర్ న్యూస్ : గాయత్రి దేవిగా జగధాంబ మాత మంగళవారం దర్శనిమించారు. మండలంలోని చేర్లోపల్లి గ్రామ సమీపంలో గల సేవాఘడ్ నందు మాత జగదాంబ అలయంలో శరవన్నరాత్రుల్లో భాగంగా రెండవ రోజు ట్రస్టు ప్రసిడెంట్ జగన్నాధరావు, వర్కింగ్ ప్రసిడెంట్ రవీంద్ర నాయక్, ఉపాద్యాక్షులు కేశవనాయక్ ఆధ్వర్యంలో అలయ ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్, పలుకూరి శ్రీవారిసాయి, పురుషోత్తమాచార్యులు, ఉదయం సుప్రభాతం మహాగణపతి పూజ నవ కళాశాల పంచామృత సుగంధద్రవ్యములతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకారం, మహాగణపతి హెూమం, శ్రీ సూక్త దుర్గాసూక్త మన్య సూక్త హెూమములు తదుపరి అర్చన వేద విన్నపం మహా నివేదన మహా మంగళహారతితో ప్రత్యేక పూజలు చేశారు. అన్న ప్రసాదం అందజేశారు. చాలా మంది భక్తులు పెద్ద ప్రాంతాల నుంచి విచ్చేసి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ నాయక్ మోహన్ రాజ్, పారిశ్రామిక వేత్త, బాలాజీ నాయక్, ప్రసాద్ నాయక్, అంజినేయులుతో పాటు తదితరులు హజరైయ్యారు.

## బూదుగుమ్మ శ్రీ వెంకటరమణ, శ్రీ హనుమంతరాయ దేవాలయంలో హుండీ లెక్కింపు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బుదిగుమ్మ గ్రామములో వెలసిన శ్రీ హనుమంతరాయ మరియు శ్రీ వెంకట రమణ స్వామి దేవస్థానములకు సంబంధించి ఆలయ కార్యనిర్వహణాధికారి బి బాబు ఆధ్వర్యంలో హిందూపురం సమూహ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి కె నాగేంద్రుడు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించగా శ్రీ హనుమంత రాయ స్వామి దేవస్థానమునకు రూ.52,325లు ఆదాయము వచ్చింది. శ్రీ వెంకటరమణ స్వామి దేవస్థానమునకు రూ.26,398లు ఆదాయము వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవదాయ ధర్మదాయ శాఖ సిబ్బంది, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మండల పూజ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్: నవగ్రహములు ప్రతిష్టించి 41 రోజులు పూర్తి అయిన శుభ సందర్భముగా మంగళవారం ఉదయం హెచ్ ఎల్ సి కెనాల్ వద్దనున్న కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయములో మండల పూజ ఘనంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ సుంకేసుల సత్యనారాయణ శర్మ, సుంకేసుల వినయ్ శర్మ బృందము ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా మండల పూజా కార్యక్రమం నిర్వహించారు. తొలుత మహా గణపతి, కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం హెూమము, నవగ్రహ పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయ కుమార్, టి సి జయ చంద్రారెడ్డి, కురుబ చంద్రశేఖర్ బాబు, పిదప కొండారెడ్డి, నాగ ప్రసాద్, రామకృష్ణ, డి రామమూర్తి, టి సి సరస్వతమ్మ, పిదప లత, సిరివారం లలితమ్మ, శివమ్మ, మాధవి, ఈ ఆనంద్ కుమార్, కిషోర్ బాబు, సాయి హర్షిత్, ఆలయ ప్రధాన అర్చకులు పుబ్బరాజు విజయ కుమార్, కెవిఎస్ చలపతి రెడ్డి తదితరులతోపాటు 100 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. మండల పూజ, హెూమము, పూర్ణాహుతి, మహా మంగళ హారతి పూర్తి అయిన తర్వాత భక్తులకు నారాయణ సేవ కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా మారెమ్మ జాతర
### ముఖ్య అతిథులుగా టిడిపి నేత ధర్మతేజ్



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో మంగళవారం మారెమ్మ పండుగ కన్నుల పండువగ జరిగింది. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే మారెమ్మ జాతరకు గ్రామ ప్రజలందరూ ఐక్యంగా కలిసి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. స్థానిక టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి నాయకులు దేవినేని ధర్మతేజ్ హాజరై మారెమ్మ దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవిని దర్శించుకున్న అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తాజా, మాజీ మండల కన్వీనర్లు ధనుంజయ, కర్తనపర్తి రామాంజనేయులు సీనియర్ నాయకులు రాఘవేంద్రబాబు, కేంచంపల్లి రవి, మహంతపురం సోమనాథ్, మాజీ కోఆప్షన్ సభ్యులు తాహిర్ బాషా, మార్కెట్ యార్డర్ డైరెక్టర్ ఓబయ్య, స్థానిక టీడీపీ నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఎన్ఫోర్స్మెంట్ కేసులలో పట్టుబడిన వాహనాల బహిరంగ వేలం



కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో, కర్ణాటక మద్యం కేసులో పట్టుబడ్డ ద్విచక్ర వాహనములు, ఒక కార్ ను బుధవారం కంబదూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉదయం 10.30 గంటల నుండి కంబదూరు పోలీస్ స్టేషన్ వద్ద ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి గల వ్యక్తులు వాహనాలకు వేలం పాట పాడువారు, గురువారం కంబదూరు పోలీస్ స్టేషన్ కు వచ్చునపుడు మీ యొక్క ఆధార్ కార్డు పాన్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు రూ.3000లు డిపాజిట్ చెల్లించి టోకన్ నెంబర్ పొందవలేను, వేలం పాటలో వాహనాలను పొందిన వారు వెంటనే ప్రభుత్వానికి సదరు వేలం పాట అమౌంట్ ను, జీఎస్టీను చెల్లించి వాహనం పొందాలని ఎస్ఐ లోకేష్ తెలిపారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో వసంత బాబు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయమును కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తహసిల్దార్, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజలకు అందించే సేవలలో భాగంగా పిజిఆర్ఎస్, ఈ క్రాప్ట్ బుకింగ్, రీ సర్వే, సుమోటో సర్టిఫికెట్స్, చుక్కల భూములు, 22ఏ పెండింగ్ ఫైల్స్ తదితర విషయాలపై అధికారులు సిబ్బందితో చర్చించారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ లు మధుసూదన్ రావు, గురుబ్రహ్మ, ఆర్ ఐ నగేష్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవితో జీవిస్తున్న వారందరికీ
# చికిత్స అందించాలి..

» మొదటి పేజీ తరువాయి

వ్యాధి నిరోధక శక్తి పెరిగి హెచ్ఐవి మందులు వాడేవారు ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఏ.ఆర్.టి కేంద్రాలలో మందులు వాడేవారు రకరకాల కారణాలవల్ల ప్రతినెల మందులకు రావటం లేదని, మందులు సక్రమంగా వాడకపోవటం వల్ల వచ్చే ఆరోగ్యపర ఇబ్బందులను వారికి తెలియజేసి మందులకు ఏ.ఆర్.టి కేంద్రాలకు వచ్చేలాగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాజిటివ్ నెట్ వర్క్ ప్రతినిధులు హెచ్ఐవితో జీవిస్తున్న వారిని కలిసి నచ్చజెప్పి ప్రతినెలా మందులు వాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఏయే వయస్సు వారు మరియు ఏయే వర్గాల ప్రజలు హెచ్ఐవి బారిన పడుతున్నారనే విషయాలను విశ్లేషించాలని, అందుకు అనుగుణంగా వ్యాధి నియంత్రణ ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని, వ్యాధి సోకే అవకాశమున్న హై రిస్క్ గ్రూపు వారినందరినీ గుర్తించి, వారికి కౌన్సిలింగ్ మరియు పరీక్షా సేవలను అందించాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.ఈ.బి.దేవి మాట్లాడుతూ జిల్లాలో హెచ్.ఐ.వి. నియంత్రణకు వైద్య, ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలను, జిల్లాలో అందుబాటులో ఉన్న సదుపాయాలను కమిటీ సభ్యులకు వివరించారు. హెచ్.ఐ.వి. పరీక్షా కేంద్రాలకు వచ్చి పరీక్షలు చేయించుకోలేని వర్గాల కొరకు జిల్లాలో మొబైల్ ఐ.సి.టి.సి. వ్యాన్ ను ఇటీవల ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా హెచ్.ఐ.వి. ప్రభావిత ప్రాంతాల్లో హెచ్.ఐ.వి పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స సేవలకు పంపటం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిషత్ సిఈఓ శివశంకర్ మాట్లాడుతూ కాలేజి యువతకు హెచ్.ఐ.వి. పట్ల ఎక్కువగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా లేప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ కాలేజి యువతతో అవగాహన కొరకు రెడ్ రిబ్బన్ క్లబ్బులు ఏర్పాటు చేయటం జరుగుతోందని, అలాగే సమగ్ర ఐ.ఈ.సి. కార్యక్రమాల ద్వారా కాలేజి యువతలో అవగాహన కల్పించటం జరుగుతోందని తెలిపారు.

## చావేరా.. ఆసుపత్రి!!

» మొదటి పేజీ తరువాయి

తల్లిదండ్రులు తమ బిడ్డకు న్యాయం జరగాలని పోలీసులు చుట్టూ తిరిగి కాళ్లకు పోయాయి తప్ప న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి.. పోస్టుమార్టం రిపోర్టు రాలేదని వచ్చినంత వరకు తామేమీ చేయలేమని పోలీసులు మాట దాటవేస్తున్న పరిస్థితి...దీనిపై మెడికల్ అధికారులు ఇప్పటివరకు కనీసం విచారణ చేయని పరిస్థితుల్లో ఉన్నారంటే ఎలా మేనేజ్ చేస్తున్నారు, స్పష్టమవుతోంది. తర్వాత కొన్ని రోజులకి కిమ్స్ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో, బేల్దారి అనుమానాస్పదంగా మృతి చెందాడు వేరే రాష్ట్రం కావడంతో ఎవరికి తెలియకుండా శవపంచాయతీ చేసి, అమృతదేహాన్ని వారి ఊరికి, పంపించి వేశారు. పోలీసులను వివరణ అడిగితే వారి వద్ద అంబులెన్స్‌కు కూడా డబ్బులు లేవని తామే దగ్గర ఉండి మృతదేహాన్ని పంపించామని తెలిపినట్లు, సమాచారం. తాజాగా సోమవారం ధర్మవరానికి చెందిన మహిళ అనారోగ్యంతో సవేరా ఆస్పత్రికి చికిత్స కోసం రాగా, చనిపోయిన మృతదేహానికి చికిత్స చేసి, 2 లక్షల రూపాయలు వసూలు చేశారు.బాధిత మహిళ అమ్మకు అన్యాయం జరిగిందని సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో హాస్పిటల్ సిబ్బంది దిగివచ్చి లక్ష 16 వేల నగదు, ఒక చేనేత మగ్గాన్ని,ఇప్పించేలా,,శవ పంచాయతీ చేశారు. ఇలాంటి దుర్ఘటనలు ఎన్ని జరుగుతున్నా సవేరా ఆసుపత్రి పై ఇప్పటికీ చర్యలు లేకపోవడం తీవ్ర విమర్శ లకు దారి తీస్తోంది.. ఇప్పటి కయినా జిల్లా కలెక్టర్ స్పందించి,చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అర్బన్ గృహ నిర్మాణాలపై కమిషనర్ సమీక్ష



అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్తు ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11.00 కమిషనర్ బాలస్వామి అనంతపురము అర్బన్ కు కేటాయించిన లేఔట్ లలో గృహ నిర్మాణాలపై సమీక్ష సమావేశము నిర్వహించారు. సమీక్ష లో భాగంగా ఆప్షన్ 1 - 2 క్రింద 11,318 ఇళ్ళు మంజూరు కాగా 2338 ఇళ్ళు పూర్తి అయ్యాయని, నిర్మాణ దశలో 2558 ఇళ్ళు ఉన్నవని, ఆప్షన్ - 3 క్రింద 7331 ఇళ్ళు మంజూరు కాగా 2507 ఇళ్ళు పూర్తి అయినవని, నిర్మాణ దశలో 4814 ఇళ్ళు ఉన్నాయని హౌసింగ్ సిబ్బంది తెలిపారు, నిర్మాణదశలో ఉన్న ఆప్షన్ 1, 2 (2558) ఆప్షన్-3 క్రింద (4814) ఇళ్ళు మొత్తం (2558+4814=7372) ఇళ్ళు నిర్మాణ దశలో ఉన్నవని స్పష్టమైనదని, ఈ నిర్మాణదశలో ఉన్న 7372 ఇళ్ళను ఇకపై వార్డ్ అమినిటీ కార్యదర్శులు వారి పరిధిలో ఉన్న ఇళ్ళను ఒక్కొక్క ఆమెనిటీ కార్యదర్శి ప్రతి వారములో 4 ఇళ్ళు పూర్తి చేయవలసినదిగా టార్గెట్ ఇస్తున్నట్లు కమిషనర్ బాలస్వామి తెలిపారు . అలాగే ప్రధానమంత్రి ఆవాజ్ యోజన 2.0 క్రింద 443 ఇళ్ళు రూ.2.50 లక్షలు యూనిట్ కాస్ట్ వారీగా మంజూరైన ఇల్లు ప్రతి వార్డ్ అమినిటీ సెక్రెటరీ వారి పరిధిలో పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి వార్డ్ అమినిటీ సెక్రెటరీ, హౌసింగ్ అధికారులుతో సమన్వయము చేసుకొని హౌసింగ్ పురోగతి పెంచాలని కమిషనర్ అన్నారు. ఈ సమీక్ష సమావేశములో నగరపాలక సంస్థ ఎస్.ఈ రాజా శేఖర్, హౌసింగ్ సహాయక ఇంజనీర్లు శివ రెడ్డి, జమీల్, సి ఎల్, టి సి లు, వార్డ్ అమినిటీ సెక్రెటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీ బియ్యం రూ.20 లకు వేలం ఖరారు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ లక్ష్మీనరసింహస్వామి పెన్నహోబిలం దేవాలయానికి ఆదాయాన్ని సమకూర్చే వనరులకు వేలం నిర్వహించగా, కిలో బియ్యం రూ.20లకు ఖరారైనట్లు ఈవో తిరుమలరెడ్డి తెలిపారు. మంగళవారం పెన్నహోబిలం దేవాలయ కార్యనిర్వాహణ అధికారి తిరుమలరెడ్డి వేలం వివరాలను వెల్లడించారు. తలనీలాలు పోగు చేసుకునే హక్కుకు 08 మంది డిపాజిట్ చెల్లించగా కేవలం ఒక్క పాటదారుడే రూ.21లక్షలకు పాడగా, గతంతో పోల్చితే ఆశించిన వేలం రాకపోవడంతో ఈవో వేలాన్ని ఆపేశారు. పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకునే హక్కు కు వేలం పాట పాడేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో సదురు వేలాన్ని కూడా అధికారులు నిలిపేశారు. కలగలువు బియ్యం బేడలు అమ్ముకునే హక్కుకు 04 మంది డిపాజిట్ కట్టి వేలంలో పాల్గొన్నారు. వేలంలో కేజీ బియ్యం రూ.20ల చొప్పున కోనాపురం గ్రామానికి చెందిన చాకలి రాము దక్కించుకున్నట్లు తెలిపారు. దేవస్థానం సంబంధించి భూముల కౌలు ఇచ్చుటకు వేలం నిర్వహించగా గుత్తేదారులు ఎవరు రాకపోవడంతో వేలాన్ని వాయిదా వేసినట్లు దేవాలయ ఈవో తిరుమలరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి సత్యసాయి జిల్లా దేవదాయ శాఖ అధికారి బి నరసింహరాజు, తెదేపా నాయకులు రాయల్ పల్లి నాగరాజు, మోపిడి గోవిందు, ఎన్ నరేష్, రామాంజనేయులు, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హీరేహాళ్ మండల
## ఆర్గనైజింగ్ సెక్రటరీగా కల్యం తిప్పే స్వామి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కమిటీలో తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ మండల కార్యదర్శి కల్యం తిప్పే స్వామి కి మండల కమిటీలో చోటు లభించింది.. ఈ మేరకు ఆయన సేవలను గుర్తించి మండల కమిటీలో చోటు కల్పించారు.. మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కల్యం తిప్పేస్వామిని ఎంపిక చేసినట్లు మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ నాకు ఈ పదవి వరించినందుకు మండల కన్వీనర్ కు, రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతాయుతంగా పనిచేస్తానని తిప్పేస్వామి పేర్కొన్నారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో "లోక కల్యాణ మేళా "




కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మార్గద ర్శకాల మేరకు ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త కార్యక్రమంలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, కళ్యాణ్ దుర్గం పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గోవిందరాజులు కళ్యాణమండపంలో ఉదయం 11 గంటలకు "లోక కళ్యాణ మేళా " కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీధి విక్రయ దారులకు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరిగింది. లోక కళ్యాణ మేళా కార్యక్రమంలో ముఖ్యంగా పి ఎం ఎస్ వి ఏ నిధి 2.0 కింద కొత్త దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. మంజూరు చేయబడిన రుణ పంపిణీ దరఖాస్తులు స్వీకరించడం జరిగినది. బ్యాంకు తిరిగి పంపిన కేటగిరీ కింద యు ఎల్ బి వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల గురించి చర్చించడం జరిగింది. అలాగే బ్యాంకు లోన్ కోసం బ్యాంకుల వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తులకు ప్రెసెంట్ కొరకు బ్యాంక్ అధికారులతో చర్చించారు. సామాజిక ఆర్థిక ప్రాసెసింగ్ చేపట్టడం, తొలగించబడిన లబ్ధిదారులకు లోన్ మంజూరు ప్రక్రియ ప్రారంభించడం అయినది. ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ సమన్వయంతో వీధి ఆహార విక్రత లబ్ధిదారులకు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విశ్వజ్యోతి, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తాన్ని దోచేసి... కాసులతో జేబులు నింపేసి

» మొదటి పేజీ తరువాయి

ఇదే అదునుగా భావించిన బ్లడ్ సెంటర్ల నిర్వాహకులు దోపిడీకి తెర లేపుతూ కాసులతో జేబులు నింపుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే...

ఎక్కువగా దొరికేది మీకు తక్కువగా దొరికేది మాకు : గుంతకల్లు పట్టణంలోని కసాపురం రోడ్డులో మార్కెట్ సమీపంలో గోపి చారిటబుల్ బ్లడ్ సెంటర్ ఉంది. దీనికి సంబంధించిన యజమాని కర్ణాటక రాష్ట్రంలో ఉంటూ ఇక్కడ సిబ్బంది ద్వారా కొనసాగిస్తున్నారు. అయితే వీరు ఎవరైనా ప్రముఖుల జయంతి రోజు, పండుగ సందర్భాలలో అనేకంగా రక్త శిబిరాలు నిర్వహిస్తారు. చారిటబుల్ బ్లడ్ సెంటర్ ద్వారా రక్త శిబిరం నిర్వహించాలి అంటే డిఎంహెచ్వో నుండి తప్పకుండా అనుమతి తీసుకోవాలి. అయితే వీరు తెలివిగా ఏం చేస్తున్నారంటే పై అధికారుల నుంచి ఒక చోట జరిపే శిబిరానికి మాత్రమే అనుమతి తీసుకుని పట్టణంలో రెండు మూడు చోట్ల శిబిరాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా రక్త శిబిరం నిర్వహించాలంటే ఒక క్యాంపు దగ్గర ఒక వైద్యాధికారి తప్పకుండా ఉండాలి అలా ఎక్కడ ఉండడం లేదు. దాంతో పాటుగా ఒకసారి రక్త శిబిరం నిర్వహించారంటే అందులో ఎన్ని రక్త బ్యాగులు వచ్చిన అందులో 30% ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు కు రక్త శిబిరం నిర్వహించిన మూడు రోజుల్లోనే ఉచితంగా ఇవ్వాలి. కానీ వీరు ఆ విధంగా ఇవ్వకుండా కేవలం కొన్ని బ్యాగులు మాత్రమే ఇస్తూ మరికొన్ని మళ్ళీ ఇస్తామని అధికారులకు సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుకు ఇచ్చేటువంటి రక్త ని ఎటువంటి పరీక్షలు చేయకుండా ఇవ్వాలి కానీ వీరు ఆ విధంగా చేయకుండా రక్తాన్ని రక్త పరీక్షలు చేసి ఎక్కువగా దొరికే రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి ఇచ్చి తక్కువగా దొరికే రక్తాన్ని వీరు తీసుకొని అధికారుల కళ్ళు కప్పుతున్నారు. ఇందుకు నిదర్శనం ఏమిటంటే ఇదే నెలలోనే జరిగినటువంటి ఒక పండుగ సందర్భంగా రక్త శిబిరాన్ని నిర్వహించారు అందులో వచ్చినటువంటి రక్త బ్యాగులను ప్రభుత్వాసుపత్రికి కేవలం 61 బ్యాగులను మాత్రమే ఇచ్చి ఇంకా 68 బ్యాగులు ఇవ్వకుండా పెండింగ్ పెట్టి వాటిని మళ్లీ ఇస్తామని అధికారులకు మాయమాటలు చెప్పి అధికారుల నుంచి సంతకాలు తీసుకున్నారు. అదే విధంగా రక్త శిబిరం నిర్వహించాలంటే ప్రశాంతమైనటువంటి వాతావరణంలో నిర్వహించాలి కానీ వీరు నిత్యం రద్దీగా ఉండి వాహనాలు అధిక సంఖ్యలో తిరిగేటువంటి దారులలో నిర్వహిస్తున్నారు. ఇదంతా పై అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.



PI CHARITABLE BLOOD CENTRE

Date : 08/09/2025

To,
The Medical officer
Area Govt Hospital Blood Center,
Guntakal

Respected Sir/Madam ,
Sub : Submitting VBD Camp 30% of Blood Bags.
Regarding to the above mentioned subject , we Gopi Charitable Blood Center Guntakal, This is inform you that we have collected 430 Units from MILAD-UN-NABI FESTIVAL VBD Camp on Dated : 05/09/2025 at MASTAN VALI DARGA & NEAR TRAVELLERS BANGALOW GUNTAKAL. We are supposed to give 30% of unscreened blood bags to your esteemed Area Govt Hospital blood center Guntakal & we are submitting 61 units unscreened whole blood bags. Remaining pending 68 bags will be issued as early as possible.
Donor details and Blood bag details enclosed. We request you to send Investigation (TTD) report.

Thanking you.

Yours faithfully
GOPI CHARITABLE BLOOD CENTRE

**కార్యాలయానికి వస్తే వివరణ ఇస్తాం - కేశవరెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ :** గుంతకల్లులోనే గోపి చారిటబుల్ బ్లడ్ సెంటర్ లో నిర్వాహకులు ఎటువంటి నిబంధనలు పాటించడం లేదని, ఎంతో అవినీతి జరుగుతుందని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీని గురించి వివరణ కావాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ ను అడగగా కార్యాలయానికి వచ్చి అడిగితే కావాల్సిన వివరణ ఇస్తామని ఫోన్లో ఎటువంటి సమాచారం ఇవ్వబడదు అని వివరణ ఇచ్చారు.


## పెన్నహోబిలంలో గజలక్ష్మి రూపంలో
# కొలువు దీరిన ఉద్భవ లక్ష్మి అమ్మవారు

» మొదటి పేజీ తరువాయి

గజలక్ష్మి రూపంలో కొలువు దీర్చారు. అనంతరం అమ్మవారికి శాస్త్రోక్తంగా కుంకుమార్చనలు, విశేష పూజలు జరిపారు. తదుపరి సమస్త భక్త జనానికి అమ్మవారి దివ్య మంగళ స్వరూపా న్ని దర్శించుకునేందుకు అనుమతించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని, గజలక్ష్మి రూపంలో కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆశీర్వచనం అందుకుని వారి మొక్కులు తీర్చుకున్నారు. తదనంతరం భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అమ్మవారి దర్శనార్థం మండల వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సాయి శ్రీనివాస్, సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, దండా వెంకటేశులు, నరసింహులు భక్తులు పాల్గొన్నారు.

## ఇంటి డాక్యుమెంట్లు పోయినవి

అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం, తాడిపత్రి గన్నెవారిపల్లి గ్రామం డోర్ నం: 3-8-173 ఇంటిలో నివసించు తుపాకుల శివయ్య ఆచారి s/o తుపాకుల రామయ్య ఆచారి, అను నేను 2025 సంవత్సరం సెప్టెంబర్ 10 వ తారీకు రోజున SRO రిజిస్ట్రర్డ్ నుండి ఇంటి కి వెళ్లు దారిలో నా ఇంటి ఒరిజినల్ రిజిస్ట్రర్డ్ లింక్ డాక్యుమెంట్ పోగొట్టుకు పోయినాయి, అనంతపురం జిల్లా, తాడిపత్రి SRO రిజిస్ట్రర్డ్ కబాడినా డాక్యుమెంట్ నంబర్ 330/2002,2576/1999, మరియు 5218/1998 ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికి అయిన దొరికినచో ఈ క్రింది నంబర్ కి తెలుప వలసినదిగా మనవి. ఫోన్ నంబర్ : 9550451613

## లలితాదేవిగా కన్యకాపరమేశ్వరి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** దసరా ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని వివిధ ఆలయాల్లో ఆయా దేవాలయాల అర్చకులు అమ్మవా రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం కోటలో వెలిసిన కన్యకాపరమేశ్వరి లలితా దేవిగాను, నేసేపేటలో వెలిసిన చౌడేశ్వరీ దేవి గాయత్రీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయాల అర్చకులు ఉదయం 5 గంటలనుండి అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పుష్పాలంకరణ గావించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. నవరాత్రులను పురస్కరించుకుని ఉదయం 5 గంటల నుండే మహిళా భక్తులు అమ్మవారి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శాంతినగర్ లోని బన్నిమహంకాళిదేవిని ఆలయ అర్చకులు గాయత్రీదేవిగా అలంకరించి పూజలు గావించారు.

## కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరిన ప్రజలు

### పార్టీ కండువా వేసి స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో



గుంతకల్లు నియోజక వర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన హాఫిజ్ అబ్దుల్ మాలిక్, డాక్టర్ అక్బర్ సాబ్, రహిమాన్ సాబ్, సున్ని గౌస్ పీరా, జమీల్ సాబ్, కరీం సాబ్, గోపాల్ తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి కు బుద్ధి చెప్పి గద్దె దింపుతూ కాంగ్రెస్ పార్టీలో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా షర్మిల రెడ్డిని చేసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, కేకేసి రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి ఇమామ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆలం నవాజ్, ఫిరోజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నబీరసూల్, గుంతకల్లు టౌన్ మాజీ నగర అధ్యక్షులు మహేంద్ర, రామచంద్ర, జిలాన్, గోపాల్ పాల్గొన్నారు.

## రెండు లీటర్లు నాటు సారా

### 48టెట్రా పాకెట్లు సీజ్, ఇద్దరు అరెస్ట్ - సిఐ సోమశేఖర్

### అక్రమ మద్యం తరలిస్తే క్రిమినల్ చర్యలు చేపడతాం - సీఐ అన్నపూర్ణ



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ మంగళవారం దాడులు నిర్వహించారు. మండల పరిధిలోని పాలవాయి గ్రామంలో రెండు లీటర్లు పట్టుకొని, బాలాజీ నాయక్ అరెస్టు చేసినట్లు సీఐలు అన్నపూర్ణ, సోమశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని మారంపల్లి కాలనీలో అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తులను పట్టుకొని 48 కర్ణాటక టెట్రా ప్యాకెట్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సిఐలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ అన్నపూర్ణ మాట్లాడుతూ జిల్లా సూపరిడెంట్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం పట్టణంలో ఎన్ఫోర్స్మెంట్ టీం దాడుల నిర్వహించామని, ఈ దాడుల్లో కర్ణాటక మద్యం, నాటి సారా పట్టుకొని సీజ్ ఆమె తెలిపారు. అక్రమ మద్యం తరలించడానికి ప్రయత్నిస్తే చట్టపర్రేమైన చర్యలతో పాటు, క్రిమినల్ కేసులు పెడతామని ఆమె అన్నారు. కర్ణాటక మద్యం, గంజాయి, శ్రీగంధం ఎవరైనా అమ్మితే ఎక్సైజ్ ప్రొహిబిషన్ పోలీసులకు గాని, సమాచారం అందించాలని, సమాచారం అందించే వ్యక్తులను గోప్యంగా ఉంచుతామని ఎన్ఫోర్స్మెంట్ సీఐ అన్నపూర్ణ తెలిపారు. ఈ ఎస్సైలు హరికృష్ణ, శంకర్నారాయణ, సిబ్బంది నరసరాజు ప్రతాప్, వీరు నాయక్ వెంకటేష్ ఈ దాడుల్లో పాల్గొన్నారు.

### నగరపాలక నిధులతో చేపట్టే పనులకు

## ఎమ్మెల్యే పెత్తనం ఏమిటి?

### ప్రోటోకాల్ పాటించాలని కమిషనర్ కు తెలియదా?

### నగర అభివృద్ధి చేసిన ఘనత వైసీపీ దే

### నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న అనంతపురం నగరపాలక వర్గం వైసిపి పాలకవర్గమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అధికారులకు తెలియదా అని నగర మేయర్ మహమ్మద్ వసీం ప్రశ్నించారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మంగళ వారం విలేకరులతో మాట్లాడుతూ నగరంలోని రాంనరేష్ ఫంక్షన్ హాల్ వద్ద రూ. 2కోట్ల నిధులతో ఎన్ క్యాప్ నిధులతో చేపట్టిన అభిరుద్ధి పనులు కార్పొరేషన్ కు సంబంధించినప్పటికీ మేయర్,డిప్యూటీ మేయర్, స్థానిక కార్పోరేటర్ కు కనీస సమాచారం ఇవ్వాలన్న కనీస ఆలోచన కమిషనర్ బాలస్వామి కి ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు నగర పాలక సంస్థలో ఎమ్మెల్యే కేవలం ఎక్స్ అఫీసియో సభ్యుడు మాత్రమే అని గుర్తించుకోవాలన్నారు.నగర పాలక సంస్థలో ఆమోదించిన పనులకు మాత్రమే భూమిపూజ జరిగిందని,మా నగర పాలక సంస్థ నిధులలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రమేయం ఏమిటని ఆయన ప్రశ్నించారు.నగర ప్రథమ పౌరుడు అయిన మేయర్ కు,స్థానిక కార్పొరేటర్ కు సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ పాటించని అధికారులపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎన్క్యాప్ నిధులు కేంద్రం నుంచి వస్తాయని కనీసం ఎంపీ గారిని కూడా ఆహ్వానించాలని అధికారులకు తెలియకపోయినా స్థానిక ఎమ్మెల్యే సొంత పార్టీ ఎంపీ కి సమాచారం ఇచ్చారా లేదా అన్నది కూడా తెలియలేదు అన్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగర అభిరుద్ధి ఏమి చేయలేదని పదే పదే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలకు 15 రోజుల ముందు



నగరానికి వచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు కరోనా సమయం మినహా 3 ఏళ్లలో జరిగిన అభిరుద్ధి ఏమిటో మేమి చెపుతాము గుర్తించుకుని ఇకపై మాట్లాడేటప్పుడు గమనించాలని సూచించారు. వైసీపీ హయాంలో నగర అభివృద్ధి కోసం అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రూ.1045 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు ఐదేళ్ల పాలనలో జరిగాయన్నారు.18 నెలలలోనే రూ.300 కోట్లతో బళ్లారి బైపాస్ నుండి పంగల్ రోడ్ వరకు నగరం మీదుగా 4 వరసల రహదారితోపాటు టవర్ క్లాక్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి, అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించిన ఘనత మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు.అదే విధంగా రూ.90 కోట్లతో గుత్తి రోడ్ ను నాలుగు వరసల రహదారిగా తీర్చిదిద్దడం,రూ.300 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణం, ఎన్ క్యాప్,14వ ఆర్థిక సంఘం నిధులు రూ68.72 కోట్లు,జనరల్,జీజీఎంపీ నిధులు 49.50 కోట్ల వ్యయంతో పలు అభిరుద్ధి పనులు చేపట్టడం,రూ.19 కోట్లతో సీడీ ఆసుపత్రి అభిరుద్ధి తోపాటు 6 అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మాణం వంటి ఎన్నో అభిరుద్ధి పనులు వైసీపీ ఐదేళ్ల పాలనలో అనంత వెంకటరామిరెడ్డి హయాంలో చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా రూ.25 కోట్ల స్పెషల్ గ్రాంట్ తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇవన్నీ పార్ట్ టైం ఎమ్మెల్యే గా ఉన్నటువంటి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు తెలియని కనీసం తెలుసుకోవాలన్న ఆసక్తి కూడా ఆయనకి ఎక్కడా కనిపించడం లేదన్నారు. వాస్తవాలు మాట్లాడాలని ఆయన సూచించారు. సమావేశంలో కార్పొరేటర్లు నరసింహులు, శ్రీనివాసులు, అనిల్ కుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు చింతకుంట మధు, నాగార్జున రెడ్డి, రామచంద్ర, కుళ్ళాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటికి అండగా ఉన్నాం...

### త్వరలోనే సమస్య పరిష్కారమవుతుంది..

### జిల్లా ప్రజా ప్రతినిధులకు నారా లోకేష్ హామీ..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కు అండగా ఉన్నాం. ఆందోళన వద్దు. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి స్పష్టమైన హామీ ఇచ్చారు. అనంతపురం ఆర్డీటీ సమస్య పై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్డిటీ సెంటర్ కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని లోకేష్ అన్నారు. దీనిపై కేంద్రం తో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నాయని, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు లోకేష్ వెల్లడించారు.

### త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని లోకేష్ హామీ.. మంత్రి సవిత..

సమస్య పరిష్కారానికి సీఎం, మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. దీనిపై పలుసార్లు తాము ప్రభుత్వ పెద్దలను కలిసామన్నారు. ఆర్డిటిని అన్ని విధాల కాపాడుకుంటాం.

### ఎట్టిపరిస్థితుల్లోనూ సంస్థకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. : పరిటాల సునీత, రాప్తాడు ఎమ్మెల్యే

ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్డిటి సంస్థకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పరిటాల సునీత అన్నారు. ఐదు దశాబ్దాలుగా అనంత ప్రజల అభివృద్ధిలో ఆర్డిటి క్రియాశీలక భాగస్వామ్యం కలిగి ఉందన్నారు. కావున ఆర్డీటీ సమస్యపై ఎవరికీ ఎలాంటి ఆందోళన అవసరం లేదు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు మాటగా మేం హామీ ఇస్తున్నాం.. ఎం.ఎస్.రాజు, మడకశిర ఎమ్మెల్యే

ఆర్డిటి సంస్థను రక్షించుకునే బాధ్యత మాది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు మాటగా మేము హామీ ఇస్తున్నాం. అనంత ప్రజలు అభిలాషను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది.

### ఆర్డిటి సంస్థను రక్షించుకునే బాధ్యత మాది.. అమిలినేని సురేంద్రబాబు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే

చంద్రబాబు, లోకేష్‌లు ఇప్పటికే కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నందున ఎవరికీ ఎలాంటి ఆందోళన అవసరం లేదు. లోకేష్ హామీ ఇచ్చారంటే అది జరిగి తీరుతుంది.

### ఆర్‌డిటి సంస్థను రక్షించుకునే బాధ్యతను తీసుకున్నాం. : పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే

ఆర్‌డిటి సంస్థను రక్షించుకునే బాధ్యతను తీసుకున్నాం. అసెంబ్లీ ద్వారా కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాం. సంరక్షణ కూటమి ప్రభుత్వ కర్తవ్యం.

### సేవ్ అనంతపురం సేవ్ ఆర్డీటీ నినాదంతో జిల్లా ఎమ్మెల్యేలు అంతా ఏకతాటిపై ఉన్నాం.. దగ్గుబాటి ప్రసాద్ అనంతపురం ఎమ్మెల్యే

వైసీపీ రెచ్చకొట్టే చర్యల్ని ప్రజలెవ్వరూ నమ్మట్లేదు. సేవ్ అనంతపురం.. సేవ్ ఆర్డిటి నినాదంతో జిల్లా ప్రజా ప్రతినిధులు అందరూ కట్టుబడి ఉన్నాం. సమీప భవిష్యత్తులోనే మంత్రి నారా లోకేష్ మంచి కబురు వినిపిస్తారు.

## 25న ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం - ఎక్సైజ్ సీఐ సునీల్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎక్సేంజ్ ప్రొహిబిషన్ స్టేషన్ లో ఈ నెల 20వ తేదీన పట్టుబడ్డ వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ సునీల్ మాట్లాడుతూ కంబదూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్స్చేంజ్ పోలీసులు కర్ణాటక మద్యం తదితర వ్యవహారాల్లో తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసామన్నారు. ఆ వాహనాలను ఈ నెల 25వ తేదీన వేలం వేస్తున్నట్లు సీఐ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వ్యక్తులు 3000 రూపాయలు ఎంట్రీ డిపాజిట్ పాస్ పొంది వేలంలో పాల్గొనాలన్నారు. వేలంలో పాల్గొనేవారు మావారి ఆధార్ కార్డు పాన్ కార్డు జిరాక్స్లు తీసుకొని వేలంలో పాల్గొన్నారు. వేలంలో పాడిన వాహనాలను అదే రోజు 18% జిఎస్టి చెల్లించి వాహనాలను తీసుకోవాలని ఆయన తెలిపారు.

## బూదిగుమ్మలో శైలపుత్రి స్వర్ణ మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపం లో ఉన్నబుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారు శైలపుత్రి స్వర్ణ మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మావతి అమ్మవారికి తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవిత మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి స్వర్ణ మహాలక్ష్మి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు జరిపి, భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు.వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మంగళవారం పూజా కార్యక్రమాలు చేయించిన వారుదంతిమన్న సొంటిగోత్రంగోవిందరెడ్డి కుటుంబం(రామ సాగరం గ్రామం)

## నేతాజీ నగర్‌లో మున్సిపల్ చైర్మన్ పర్యటన



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో నేతాజీ నగర్ నందు వార్డు పర్యటనలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ నేతాజీ నగర్ లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని రోడ్లు కాలువలు నిర్మాణం చేపడతామని, వార్డులో ఉన్న ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న 92 కోట్ల రూపాయల్లో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశ్వర్థ నారాయణ, అంజి, మురగేశ్, లక్ష్మీ, మునిసిపల్ సిబ్బంది , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 27, 28న వాలీబాల్ టోర్నమెంట్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని ఎంజీఎం మైదానంలో ఈ నెల 27, 28వ తేదీలలో ఎంతో ఉల్లాసంతో, ఉత్సాహంతో క్రీడాకారులను ఉత్తేజ పరచడానికి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ మనోజ్ జూలియట్ (మింటు) ఒక ప్రకటనలో తెలిపారు. దసరా సెలవుల్లో క్రీడాకారుల కోసం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా టోర్నమెంట్లో గెలపొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.15,000లు , రన్నర్ జట్టుకు రూ7,500లను బహుమతిగా అందిస్తున్నామని క్రీడాకారులకు మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పిస్తున్నామన్నారు. అలాగే ఈ నెల 25వ తేదీ లోపు జట్ల వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా మనవి చేస్తున్నామని మింటూ తెలిపారు.

## అనంతపురంలో ఆలయాల పునర్నిర్మాణాలకు సహకారం అందించండి

**– దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**

**– సానుకూలంగా స్పందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : అనంతపురం నగరంలోని ఆలయాల పునర్నిర్మాణం, ఇతర సౌకర్యాల కల్పనకు సహకారం అందించాలని.. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రి ఛాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర-కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి సంబంధించిన ఫోటోలను ఇతర వివరాలను మంత్రికి సమర్పించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతులు త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. దీనిపై మంత్రి రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారు. మొదటి రోడ్డు ఆలయంతో పాటు మిగిలిన ఆలయాలకు దేవాదాయ శాఖ నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక



చిలమత్తూరు, మేజర్ న్యూస్ :హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు వీరయ్య ఆధ్వర్యంలో మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మంగళవారం నిర్వహించారు. రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న తహసీల్దార్ వెంకటేష్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాస్, రంగారెడ్డి, అంజనప్ప, బేకరీ గంగాధర్, శ్రీదేవి,గౌరీ శంకర్, బాలాజీ, లక్ష్మీనరసింహులు, అశ్వర్థప్ప, నందీష్ , తిప్పారెడ్డి,చెన్నమ్మ, లక్ష్మీనారాయణ యాదవ్, విశ్వనాథ్ రెడ్డి, మంజునాథ్, చంద్రమోహన్, కృష్ణమూర్తి, విజయలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

## దేవస్థానం భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలి



చిలమత్తూరు, మేజర్ న్యూస్ :మండలం లోని కోడూరు తోపులో వెలిసిన శ్రీ కోదండరామస్వామి దేవస్థానం భూమిని కొంతమంది అన్యా క్రాంతంగా ఆక్రమించుకొని హద్దులు ఏర్పరచు కోవడం జరిగింది. అదే విధంగా ఇదే స్థలంలో శ్రీరామ నవమికి పరుష, తేరు జరుగును. ఇలాంటి స్థలాన్ని ఆక్రమించు కోవడంతో కోడూరు గ్రామస్తులు తీవ్రంగా ఆవేదన చెందుతు న్నారు. ఈ విషయంపై హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వీరయ్య స్పందిస్తూ దేవస్థానం స్థలం అన్యాక్రాంతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏవి రమణ, మండల కన్వీనర్ చిన్న, ప్రవీణ,మండల ఉపాధ్యక్షులు లక్ష్మణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి, స్టోర్ డీలర్ సోమశేఖర్, మోహన్ పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి..

**– జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



**సత్యసాయి జిల్లా బ్యూరో మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారులు, పారిశ్రామిక మరియు సోలార్ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారులు, సోలార్, ఏపిఐఐసి ప్రాజెక్ట్ కు సంబంధించి భూసేకరణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. రాష్ట్రంలో భారతమాల పరియోజన ఫేజ్ – 1 లో భాగంగా బెంగుళూరు- కడప- విజయవాడ ఎకనామిక్ కారిడార్‌లో జిల్లాలోని కోడూరు నుండి ఒద్దులపల్లి వరకు ఆరు లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైవే అభివృద్ధిపై సమగ్రంగా సమీక్షించారు. ఇందుకు సంబంధించి ఇంకనూ 80 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని దానిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయా అంశాలకు సంబంధించి సాధించాల్సిన లక్ష్యం, ఇప్పటివరకు సాధించింది ఎంత, మిగులు ఎంత, పెండింగ్ ఉండడానికి గల కారణాలు, కోర్టు కేసులు ఇతరత్ర సమస్యలు ఏమైనా ఉన్నాయా, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు. ఎన్ హెచ్ 342 ప్యాకేజ్- 1లో ముదిగుబ్బ బైపాస్ 1.78 కి.మీ రోడ్డు పనులు, బుచ్చయ్యగారి పల్లి గ్రామంలో పరిహార ఆర్బిట్రేషన్ సమస్యలు, గరుగుతండా- గుంజేపల్లి గ్రామాల్లో సర్వీస్ రోడ్డు భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎక్కడైనా ప్రభుత్వ కార్యాలయాలకు అప్రోచ్ రోడ్లు అవసరం ఉంటే వాటిని నిర్మించాల్సిందిగా ఎన్హెచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు. సివిల్ వివాదాలు ఉన్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత తాసిల్దార్లకు సూచించారు. ఎన్హెచ్ 716 ప్రాజెక్టు కు సంబంధించి ఇంకనూ 37 ఎకరాల అనెక్సర్స్ పెండింగ్‌లో ఉన్నాయని వాటి త్వరగా పూర్తి చేయాలని, పులగంపల్లి గ్రామ రోడ్డు సమస్యను ఒక వారంలో పరిష్కరించాలని ఆదేశించారు. నెడ్ క్యాప్ పరిధిలో రామగిరి సోలార్ పార్క్ ప్రారంభోత్సవం త్వరలో భారత ప్రధానిచే వర్చువల్ గా ప్రారంభించే అవకాశం ఉందన్నారు.పిఎం కుసుం పథకంలో 20 సబ్‌స్టేషన్లు, 150 ఫీడర్లు గుర్తించబడ్డాయన్నారు. తహసీల్దార్లు మండల స్థాయి ప్రజా సమస్యలను తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్, ఎన్ హెచ్, ఏపీఐఐసీ, రహదారి భవనాల శాఖల అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# నిడిమామిడిలో 1438 నాటి 'రాజగురువు' శాసనం



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండలం నిడిమామిడిలో గల 'శ్రీశైల జగద్గురు నిడుమామిడి సంస్థానం'లో బసవన్న (నంది) విగ్రహాన్ని ప్రతిష్టించిన అంశాన్ని తెలుపుతున్న శాసనాన్ని గుర్తించినట్టు చరిత్రకా రుడు మైనాస్వామి చెప్పారు. నిడిమామిడి వీరభద్రాలయం పక్కనే ఉన్న శ్రీశైల జగద్గురు సంస్థానాన్ని మంగళవారం సందర్శిం చిన సందర్భంగా శాసనాన్ని గుర్తించినట్లు ఆయన తెలిపారు. కాళయుక్తి సంవత్సరం శ్రావణ మాసంలో శ్రీశైల జగద్గురు బసవరాజ మహాదేవ సజీవసమాధిపై నాటి రాజ గురువు మహా మండలాచార్య శ్రీచంద్రభూ షణ దేవ మహాచార్య బసవన్న విగ్రహాన్ని ప్రతిష్టించినట్టు శాసనంలో రాశారు. ఇంగ్లీషు తేదీ ప్రకారం సంస్థానంలో నంది విగ్రహ ప్రతిష్ట సామాన్య శకం 1438 ఆగస్టులో జరిగిందని మైనాస్వామి వివరిం చారు. చిన్న రాతి పలకపై తెలుగులో శాసనాన్ని రాయగా, పై భాగంలో నంది శిల్పాన్ని సుందరంగా మలిచారు. విజయనగర సామ్రాజ్య చక్రవర్తి రెండో దేవరాయల (1424–1446) కాలంలో శ్రీశైల జగద్గురు నిడిమామిడి సంస్థానాధిపతి మహా మండలాచార్య శ్రీ చంద్రభూషణ దేవ మహాచార్య రాజ గురువుగా పనిచేశారు. శ్రీచంద్రభూషణ దేవ నిడిమామిడి నుంచి పెనుకొండకు, అక్కడి నుంచి హంపికి వెళ్లి రాజ గురువుగా వ్యవహరించినట్టు చరిత్ర కారుడు పేర్కొన్నారు. కాగా విజయనగర సామ్రాజ్య స్థాపనలో విద్యారణ్యస్వామి రాజ గురువుగా కీలక పాత్ర పోషించగా, శ్రీకృష్ణదేవరాయల (1509–1529) పాలనలో శ్రీ వ్యాసరాయలు రాజ గురువుగా ఉన్నారు. కానీ నిడిమామిడి శాసనం ప్రకారం చంద్రభూ షణ దేవ రాజ గురువుగా విజయనగర సామ్రాజ్యంలో వెలసిల్లినట్టు తెలుస్తున్నదని మైనా స్వామి చెప్పారు. వెయ్యి సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన శ్రీశైల జగద్గురు నిడిమామిడి సంస్థానం మూలమఠం సరైన ఆదరణకు నోచుకోలేదు. జగద్గురు మఠానికి అత్యంత విలువైన ఆస్తులు ఉన్నాయి. మఠానికి చెందిన వీరభద్ర స్వామి గుడి పునర్నిర్మాణము జరిగినా, కొన్ని వివాదాల వల్ల గుడి మూతపడడం బాధాకరం. వీరభద్ర స్వామి గుడి పూజారి శ్రీ వీరభద్రప్ప, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు శ్రీరామచంద్రారెడ్డి, మహేష్ తదితరులు మూల మఠాన్ని సందర్శించారు.

## పోషణ మహోత్సవాలు



తలుపుల, మేజర్ న్యూస్:మండల పరిధిలోని ఓబుళరెడ్డి పల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాలు కార్యక్రమంపై గర్భవతులు, బాలింతలు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా కదిరి సిడిపిఓ రాధిక హాజరై మాట్లాడుతూ తల్లుల పోషణ పిల్లల సంర క్షణ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ దీప,అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## చౌళసముద్రం చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు



లేపాక్షి మేజర్ న్యూస్ : మండల పరిధిలోగల చౌళ సముద్రం చౌడేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా రెండో రోజు న శరన్నవరాత్రి వేడుకలు జరుపుకు న్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిం చారు , ప్రతిరోజు ఉదయం , సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నట్లు పూజారులు పేర్కొన్నారు. సాయంత్రం లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో అన్నదాన ం నిర్వహించారు

## భార్యను చంపి.. భర్త ఆత్మహత్య



తాడిపత్రి, మేజర్ న్యూస్: భార్యను చంపి ,భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం తాడిపత్రి మండలం పరిధిలోని సజ్జల దిన్నె గ్రామం లో విషాదం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు జోత్స్న అనే వివాహితను ఆమె భర్త ఆంజనేయులు గొంతు నిలిమి చంపి, అనంతరం ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న సీఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణి బాబు ఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలు స్థానికులు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కుటుంబ కలహాలే కారణమని పోలీసుల అనుమానం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి భార్యా,భర్తల మృతదేహాలను తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు అఖిల్ (7) అంకిత్ (5) ఉన్నారు.

# ప్రజలకు శాపంగా మారిన వైసీపీ కక్షపూరిత చర్యలు

**అసెంబ్లీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**
**రేషన్ కార్డులు, హౌస్ మ్యాపింగ్ సమస్యల్ని వినిపించిన ఎమ్మెల్యే సునీత**
**అర్హులైన అందరికీ పథకాలు అందేలా చూడాలని విజ్ఞప్తి**



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్:** గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలో వ్యవహరించిన కక్షపూరిత చర్యలు.. నేటికీ ప్రజల్ని వెంటాడుతూనే ఉన్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ వేదికగా విమర్శలు చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో జీరో అవర్ లో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న రేషన్ కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను ఇవ్వడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో కక్షపూరితంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల రేషన్ కార్డులు, పెన్షన్లు తొలగించారన్నారు. దీని వలన ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అందుకోలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు మంజూ రవుతున్నాయని.. అయితే ఇంకా అర్హులకు రేషన్ కార్డులు రావాల్సి ఉందన్నారు. పథకాలన్నింటికీ రేషన్ కార్డులు ప్రామాణికం కావడం వలన చాలా మందికి పథకాలు అందడం లేదన్నారు. హౌస్ మ్యాపింగ్ సమస్య వలన పథకాలకు దూరమ వుతు న్నారన్నారు. హౌస్ మ్యాపింగ్ వియంలో గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులు, గ్రామ వాలంటీర్లు చేసిన లోపాల వల్ల సమస్యలు వచ్చాయన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు సరిగ్గా నమోదు కాకపోవడం, ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారు తల్లిదండ్రులతో కాకుండా వేరుగా ఉన్నా అవి నమోదు చేయకపోవడం, విద్యుత్ బిల్లులు ఎక్కువగా చూపి వాటిని సరిచేయకపోవడం వంటివి ఉన్నాయన్నారు. అందుకే అధ్యక్షా హౌస్ మ్యాపింగ్ తక్షణమే చేయాల్సిన అవసరం ఉందన్నారు. పౌరసరఫరాలశాఖ మంత్రి దీనిపై స్పందించి.. హౌస్ మ్యాపింగ్ చేయడానికి చర్యలు తీసుకొని తద్వారా కొత్త పింఛన్లు రావడానికి మార్గం సుగమం చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.

# ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష - ఆర్డీవో



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డిఓ మహేష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను వివరించి, ఓటరు జాబితాలో చేర్పులు, తొలగింపులు మరియు సవరణలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి అర్హత గల పౌరుడు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు కావాలని, డూప్లికేట్ లేదా బోగస్ పేర్లు లేకుండా జాబితా శుద్ధి చేయాలని వారు తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సమగ్ర, పారదర్శక, తప్పులులేని ఓటరు జాబితా సిద్ధం కావడానికి అధికారులకు సహకరించాలని ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు సమయానుసారం సమర్పించుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సదుపాయాలను వినియోగించుకోవాలని తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువత, మహిళలు, వెనుకబడిన వర్గాలు ఓటరు జాబితాలో తప్పక నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీలు అందించిన సూచనలు, ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన చర్యలు బూత్ లెవల్ ఆఫీసర్ల సహకారంతో తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆయుర్వేద దినోత్సవం

**- ఎంపీడీవో సాయి మనోహర్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎంపీడీవో ఆఫీసులో పంచాయతీల సమగ్ర అభివృద్ధికి ఉద్దేశించిన పంచాయతీ అభివృద్ధి సూచిక (పిఎఐ 2.0) పై ఒక ముఖ్యమైన అవగాహన వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించామని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీల పనితీరును మెరుగుపరచడం, పారదర్శకత, సమగ్ర అభివృద్ధి సూచీలపై విస్తృతంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పి ఏ ఐ - 1.0 నుండి 2.0 కు జరిగిన మార్పులు, డిజిటల్ డేటా ఆధారంగా పంచాయతీల అంచనా పద్ధతులు, గ్రామస్థాయి అభివృద్ధికి ప్రోత్సాహక పద్ధతుల గురించి వివరించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమానికి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జనార్దన్ రావు, పరిపాలనాధికారి, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి, మండల స్థాయి అధికారులు, ఎం.పి.టి.సీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమంలో పాల్గొని పంచాయతీ పాలనలో పారదర్శకత, జవా బుదారీతనాన్ని పెంపొందించడంపై అవగాహన నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆయుర్వేద దినోత్సవం ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సంవత్సరం థీమ్, ఆయుర్వేద వైద్యం యొక్క ప్రాముఖ్యత, దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలు పంచాయతీల బలోపేతానికి, ప్రజారోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటిచెబుతున్నాయిని తెలిపారు.

# చీడపీడలు, ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

**హావలిగి, పాల్తూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా రైతులు ఖరీఫ్ సీజన్లో వేసిన పంటల్లో చీడపీడల నివారణతో పాటు ఎరువుల వాడకం పట్ల అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని హావలిగి, పాల్తూరు గ్రామ పొలాల్లో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ యూరియా నిరంతరం వాడటం వలన నేలలో ఉదజని స్థాయి తగ్గుతుందని చెప్పారు. దీంతో నేల ఆమ్లతముగా మారి నేల సారాన్ని సైతం తగ్గిస్తుందని గుర్తు చేశారు. తరచు యూరియా వేయడం వలన నేలలో ఉప్పు స్థాయి పేరుకుపోయి, ఉప్పు, ఆమ్లత్వం పెరగడంతో మొక్కకు అవసరమైన పోషకాలు, నీటిని గ్రహించే శక్తిని తగ్గిస్తుందని తెలిపారు. అధిక నత్రజని వలన పూత ఆలస్యం అవుతుందని గుర్తు చేశారు. అంతేకాకుండా తెగుళ్లు, వ్యాధుల బారిన పడే అవకాశం పెరుగుతుందని వివరించారు. అధిక ఎరువులు వేసిన మొక్కలకు తరచూ తెగుళ్లు, కీటకాల దాడులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. మొక్కలకు వ్యాధి నిరోధక శక్తి తగ్గే అవకాశం లేకపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాష్, రైతులు కిరణ్, తిప్పయ్య, గోపాల్ రెడ్డి, ఈదెప్ప తదితరులు పాల్గొన్నారు.




# టెక్స్ పోర్టు ఓవర్సీస్ గార్మెంట్స్ తయారీ పరిశ్రమను సందర్శించిన జిల్లా కలెక్టర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని గుంత పల్లి వద్ద గల టెక్స్ పోర్టు ఓవర్సీస్ గార్మెంట్స్ తయారీ పరిశ్రమను మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిశ్రమలోని వివిధ విభాగాలను కలియతిరిగి తయారీ విధానాన్ని యాజమాన్యం ద్వారా తెలుసుకున్నారు. పరిశ్రమలో పనిచేయుచున్న కార్మికులను పలకరించి సంక్షేమ సమాచారం తెలుసుకున్నారు. పరిశ్రమలో పనిచేయుచున్న కార్మికుల వసతి సౌకర్యాలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమలో రెడీమేడ్ గార్మెంట్స్ తయారుచేస్తూ దాదాపు 1500మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని యాజమాన్యం కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, పరిశ్రమల యాజమాన్యం హెచ్ ఆర్ మేనేజర్ మహాదేవ్ గౌడ, ప్లాంట్ మేనేజర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


# గాయత్రీ దేవి అవతారంలో నసనకోట దుర్గమ్మ

**ప్రతి ఏటా వైభవంగా నసనకోట దుర్గాంబ తల్లి ఆలయం దగ్గర నవరాత్రి ఉత్సవాలు.**



**రామగిరి మేజర్ న్యూస్:** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రామగిరి మండలంలోని నసనకోట దుర్గమ్మ దేవాలయం ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గమ్మ గాయత్రీ దేవిగా దర్శనమిచ్చింది. దుర్గమ్మ ఆలయం దగ్గర ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలతో పాటు రాత్రి పూట కూడా భక్తాదులు ఎంతో భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు చేయుదురు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తో పాటు మండల ప్రజలు అందరూ కూడా నవరాత్రి తొమ్మిది రోజులు అమ్మవారిను దర్శించుకొనుటకు పెద్ద ఎత్తున వస్తూ ఉంటారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్ద ఎత్తున మండలం వ్యాప్తంగా ఉన్న భక్తాదులు పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది.

# గాయత్రి మాత అలంకరణలో కన్యకా పరమేశ్వరి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజున గాయత్రీ మాత దివ్యాలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవ రాత్రులు లలో భాగంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారిని వివిధ రూపాలలో అలంక రించడం, ప్రతిరోజు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చడం, తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించడం అనవాయితీ. ఇందులో భాగంగా రెండవ రోజు స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గాయ త్రి మాత అలంకరణ లో కన్యకా పరమేశ్వరి కొలువై భక్తులకు దర్శన భాగ్యం

**కార్మికుల సేవలు అభినందనీయం**

# కార్మికులకు బట్టలు, నిత్యావసర సరుకులు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడటానికి ఎంత కష్టమైనా ఎంత దుర్వాసన వస్తున్న పరిసరాల పరిశుభ్రత డ్రైనేజీలా శుభ్రత చేస్తున్నారని వారి రుణం తీర్చుకోలేనిదని వక్తలు పిలుపునిచ్చారు. గోరంట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో దసరా పండుగ కానుకగా ఇస్తున్న బట్టలు నిత్యవసర సరుకులు చెప్పులు పంపిణీ సందర్భంగా కార్మికుల సేవలను కొనియాడారు. అనంతరం గ్రామపంచాయతీలోని పారిశుధ్య స్వచ్ఛభారత్ తో పాటు మొత్తం 80మంది సిబ్బందికి బట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాబాయి, మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, మండల బీజేపీ అధ్యక్షుడు బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, జనసేన సంతోష్, మండల టిడిపి నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, షేక్ అజ్మతుల్లా, నాగే నాయక్, డైరెక్టర్ నబీరసూల్, వార్డు సభ్యులు సుబహాన్, గంగం పల్లి సుబహన్, రాజారెడ్డి, పద్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్ కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



లేపాక్షి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేపడుతుంది అందులో భాగంగా సెప్టెంబర్ 24 నుంచి లేపాక్షి మండల వ్యాప్తంగా వున్న 14,185 రేషన్ కార్డులు కు సంబంధించి నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ సౌజన్య లక్ష్మీ తెలిపారు ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయంలో డీలర్లకు, గ్రామ సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పిస్తూ కార్డుల పంపిణీ ట్రైనింగ్ నిర్వహించారు స్మార్ట్ రేషన్ కార్డులు పొందాలంటే ఆ ఫ్యామిలీలో ఒకరి వేలిముద్ర వేసుకొని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు, కొత్తగా వచ్చిన రేషన్ కార్డులను జనవరి నుంచి పంపిణీ చేయనున్నారు, అదేవిధంగా కొత్తగా నమోదు చేసిన వారి కార్డులు కూడా జనవరిలోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## అప్పుల బాధతో యువకుడు మృతి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడుగూరు లోని బీసీ కాలనీకి చెందిన తలారి సురేష్ 35 అనే వ్యక్తి అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు సురేష్ కొన్ని సంవత్సరాలుగా ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ అందులో6.30లక్షలు అప్పులు కావడంతో మనోవేదనకు గురై మంగళవారం ఇంటిలో పురుగుల మందు తాగి ఆత్మయత్నానికి పాల్పడ్డారు బంధువులు కనుగొని చికిత్స కోసం పామిడి ఆసుపత్రికి తరలించారు ఇక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు చెప్పారు మృతుడికి భార్య రజిత కుమారుడు తారక్ కుమార్తె గీతిక పిల్లలు ఉన్నారు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

## ఆరోగ్య వైద్య శిబిరం



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రం యందు మంగళ వారం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ పరివార్ కార్యక్రమం మండల వైద్యాధికారిని అలేఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడు తూ ప్రజా ఆరోగ్య అవసరాలను గుర్తించి వారికి తోడ్పాటుగా గ్రామస్థాయిలోనే వైద్య శిబిరం ఏర్పాటు మహిళలకు ఎంతో వినియోగకరమని, ప్రతి ఒక్క మహిళా ఆరోగ్యం పై శ్రద్ధ వహించి, పలు వైద్య పరీక్షలు చేయించుకో వాలని. కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వం వైద్య సేవల ను అందుబాటులోకి తెచ్చిందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలన్నారు. గర్భిణీ లకు రక్త పరీక్షలలో, వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలను అందిం చారు. మండల కన్వీనర్ రాజశేఖర్, సింగల్ విండో ప్రెసిడెంట్ కమ్మల వెంకటరమణ, సర్పంచ్ పంచర త్నమ్మ, మాజీ ఎంపీపీ మాబు సాబ్.లలో, మాజీ జడ్పిటిసిలు అబ్దుల్ ఖాదర్ , నాగభూషణ్ నాయుడు. జిల్లా మైనారిటీ నాయకులు బార్ బషీర్ అహ్మద్, స్పెషలిస్ట్ హరిత, పీహెచ్ఎన్ భారతి. సూపర్వైజర్లు సుధా కర్ ,రెడ్డమ్మ. హెల్త్ అసిస్టెంట్ ముస్తఫా, లక్ష్మీనారాయణ. ఫార్మసిస్ట్ ప్రకాష్. ల్యాబ్ టెక్నీషియన్ శంకర, అంగన్వాడి సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అరవాండ్లపల్లిలో పొలం పిలుస్తోంది



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం లోని వానపల్లి గ్రామ సమీప వ్యవసాయ పంట పొలాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగం గా వ్యవసాయ విస్తరణ అధికారి రంగాచారి ఆధ్వర్యం లో నిర్వహించారు. రైతులకు సేంద్రీయ ఎరువులు అయినటు వంటి ఎఫ్ వై ఎమ్ అనగా పశువుల ఎరువులు వలన కలిగే లాభాలను రైతులకు వివరించడం జరిగింది. అలాగే జీవన ఎరువులు అయినటు వంటి అజోల్లా, అజటో బాక్టర్ గురించి వివరించడం జరిగింది. రైతులు విపరీతంగా రసాయన ఎరువులు వాడడం వలన కలిగే నష్టాల ను తెలియచేసే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు వీహెచ్ఎ శిరీష , రైతులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన ఎంపీపీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిం చిన రామకృష్ణ ఎంపీపీ రమణారెడ్డిని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యం లో ఇన్చార్జి ఎంపీడీఓ రామకృష్ణ కు దుశ్శాలువలు కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలి పారు. సూర్య శేఖర్ రెడ్డి, జె.ఏ జయచం ద్రారెడ్డి, ఏపీవో మంజునాథ్, టిఏ రమేష్,ఆంజనప్ప, అరుణ్, హిమాకర్ కార్యదర్శులు, శారద, నరేష్, లోహిత, ఉమారాణి, సురేఖ, కిషోర్, కంప్యూటర్ ఆపరేటర్లు అలేఖ్య, అలీ బాషా,బాలాజీ, ఉపేంద్ర, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసిన బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన శ్యాం ప్రసాద్ ని, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ని జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో జరగనున్న భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి ఉత్సవాలకు భారత ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేయుచున్న శుభసందర్భంగా జయంతి ఉత్సవాలు ఏర్పాటులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని వారికి విన్నవించారు. కూటమి ప్రభుత్వం ద్వారా 100వ జయంతి ఉత్సవాలు నిర్వహణ పనుల విషయాలపైన, జిల్లాలో ఉన్న శాంతిభద్రతల విషయాలపైన సుదీర్ఘంగా చర్చించి, జిల్లా లో నెలకొన్న విషయాలు వారి దృష్టికి తీసుకెళ్లారు. మా వంతు బాధ్యతగా మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు దీనికి జిల్లా కలెక్టర్ ,ఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రొద్దం ఉత్తమరెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఇంచార్జ్ పిడి పార్థసారథి, జిల్లా సీనియర్ నాయకులు సుదర్శన్, కత్తి రాజ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, సీనియర్ నాయకులు శేషాద్రి నాయుడు సుదర్శన్ నాయుడు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి దేవి అలంకరణలో మల్లాలమ్మ అమ్మవారు



కదిరి, మేజర్ న్యూస్: శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణ సమీపంలోని కుమ్మరవాండ్లపల్లి లో వెలిసిన శ్రీ మల్లాలమ్మ అమ్మవారు మంగళ వారం మీనాక్షి దేవి అలంకరణలు భక్తులకు దర్శనమి చ్చారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ గావించి పూజల నిర్వహించిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం లో దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మంగళ వారం అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి గా దర్శనం కల్పించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరణ గావించారు. అమ్మవారికి వివిధ రకాల పూజలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. మహాలక్ష్మి గా ఉన్న అమ్మవారిని మహిళా భక్తులు అధిక సంఖ్యలో దర్శించు కోవడం జరిగింది. ఆలయ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కక్షలు వీడి ప్రశాంతంగా జీవించాలి : ఎస్సై



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రజలు కక్షలు వీడి కార్పణ్యాలు ఐకమత్యంతో ప్రశాంతంగా జీవించాలని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్పిం చిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని పట్నం ఎస్సై జయరాం నాయక్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని టీఎన్ పాలెం లో గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుతగాదాలు, వైశ్యామ్యాలు తల ఎత్తిన సామరస్యకంగా వాటిని పరిష్కరించు కోవాలన్నారు.

## గాయత్రీ దేవి అవతారంలో కొత్తబావి గంగమ్మ అమ్మవారు



నల్లమాడ,మేజర్ న్యూస్ : దసరాదేవీ నవ రాత్రుల ఉత్సవాలలో భాగంగా నల్లమాడలో కొత్త బావి గంగమ్మ ఆలయంలో రెండవ రోజు గాయత్రీ దేవి అవతారంలో పూజలు అందుకుంటున్నారు. మండలంలోని ప్రజలు అమ్మవారిని భక్తిశ్రద్ధల తో పూజల నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భాగంగా పోరకల వెంకట ఇరమిణ కుటుంబ సభ్యులు 104 నరసింహులు పూజా కార్యక్రమం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజల నిర్వహించారు.

## ఆర్థిక సాయం అందజేత



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కే.పూలకుంట గ్రామం లో ఉప సర్పంచ్ భర్త బయప్ప (50) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వైసిపి మండల కన్వీనర్ రవి కుమార్ రెడ్డి మంగళ వారం గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్ ఆదేశాల మేరకు రూ. 10వేలు ఆర్థిక సాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ కన్వీనర్ రఫీ, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ యూసుఫ్, నియోజకవర్గ పంచాయతీ రాజ్ కన్వీనర్ అక్బర్, సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ గోవింద్ రెడ్డి, మండల కార్యదర్శి సలీం, మైనార్టీ కన్వీనర్ ఫయాజ్, మైనార్టీ నాయకులు బషీర్, తాజుద్దీన్, వాల్మీకి రవి, కృష్ణ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల డీలర్ల కమిటీ ఎన్నిక



అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో మంగళవారం చౌక ధాన్యపు డిపో డీలర్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అందరూ కలిసి నూతన డీలర్ల సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. డీలర్ల మండల అధ్యక్షునిగా పి రెడ్డప్ప, ఉపాధ్య క్షులు, ఓ. బాలకృష్ణ, కార్యదర్శిగా జి ఈశ్వరప్ప, గౌరవ ఉపాధ్యక్షులు కోటి రెడ్డి, గౌరవ సలహాదా రుగా రంగారెడ్డి, కార్యదర్శి మహబూబ్ బాషా, ట్రెజరీ మురళి ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పెద్దక్క, నంది రెడ్డి, భాస్కర్ రెడ్డి, నంది రెడ్డి డీలర్లు పాల్గొన్నారు.

## పోలీస్ సంక్షేమం.. అభివృద్ధి కోసం కృషి




సత్యసాయి జిల్లా బ్యూరో మేజర్ న్యూస్: పోలీస్ సంక్షేమం గురించి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాల పోలీస్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. పోలీస్ వారి యొక్క సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడంతో వెల్ఫేర్ పోలీస్ కుటుంబాల పిల్లల విద్య పరంగా కూడా తనవంతు సహకారం అందిస్తానన్నారు. త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి మీ యొక్క సమస్యలను తెలుసుకొని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు తనవంతుగా మీ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఎస్పీని కలిసిన వారిలో పోలీస్ అధికారుల రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యకుమార్, ఉమ్మడి జిల్లాల పోలీస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్ , దాదాపీర్, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బధిరుల సంక్షేమమే ప్రభుత్వధ్యేయం : కలెక్టర్ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** బధిరుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు . మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బధిరుల సైన్ లాంగ్వేజ్ దినోత్సవకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ప్రత్యేక ఆహ్వానితులుగా ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు , వయోవృద్ధుల సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొలుత అంతర్జాతీయబధిరుల మరియు సైన్ లాంగ్వేజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి కార్యక్రమంలో



పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. వినికిడి లోపం అనేది ఒక బలహీనత కాదని అది ఒక ప్రత్యేకమైన జీవనశైలి అని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బధిరులను ఆత్మీయంగా పలకరించే క్రమంలో సైగల భాషను నేర్చుకోవడం ద్వారా వారితో మరింత సులువుగా ఉండ వచ్చునని, అలాగే వారి ఆలోచనలు భావాలను కూడా గుర్తించేందుకు వీలుంటుంది అని అన్నారు. ముఖ్యంగా బధిరుల సమస్యలనుపరిష్కరించుటకు తన వంతు సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతుల ఛైర్మన్ శ్రీ గడుపుటి నారాయణ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బదిరులకు అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభిన్నప్రతిభావంతులకార్పొరేషన్ ద్వారా బహిరులకు అవసరమైన సేవలను అందిస్తామని ప్రస్తుతం టచ్ ఫోన్ లు , ల్యాప్ టాప్ లుకూడా ఇస్తున్నామని ఈ ప్రభుత్వం అన్ని విధాలా బదురుల సంక్షేమానికి కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.

# యాడికి బ్రాంచ్ కెనాల్‌కు తుంగభద్ర జలాలు

## –జల హారతితో నీరు విడుదల చేసిన జేసీ

తాడిపత్రి, మేజర్ న్యూస్: యాడికి మండలంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సాగు, తాగునీరు అందించాలనే తన లక్ష్యం సాధించారు. రైతులకు సాగునీరు అందించాలని కృషితో మండల వ్యాప్తంగా సొంత నిధులతో గత జరిగిన నెలల్లో కాలువల పూడికతీత పనులు చేపట్టారు. ఏది ఏమైనా యాడికి మండల లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అనుకున్న లక్ష్యాన్ని సాధించారని రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తుంగభద్ర నుండి నీరు యాడికి బ్రాంచ్ కెనాల్ కు చేరను న్నాయి. పీఏబీఆర్ నార్త్ కెనాల్ వద్ద మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మంగళవారం కెనాల్ చేరిన జలాలను సందర్శించారు. అనంతరం జల హారతి తో యాడికి బ్రాంచ్ కెనాల్ నీటిని విడుదల చేశారు. నార్త్ కెనాల్ నుండి దాదాపు 250 క్యూసెక్కుల నీరు కిష్టిపాడు రెగ్యులేటర్ వద్దకు చేరుకొని అక్కడినుండి మూడు భాగాలుగా రాయల చెరువు, యాడికి కెనాల్, పెండేకల్లు రిజర్వాయర్ కు నీరు చేరుతుందని



తెలిపారు. నీరు విడుదలతో భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపా రుదల శాఖ అధికారులు, తాగునీటి సంఘాల నేతలు, ,నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు పక్కాగా జరగాలి

## – డిపిఓ నాగరాజు నాయుడు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతిరోజు ప్రతి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ విధిగా చేపట్టాలని డిపిఓ నాగరాజు నాయుడు సూచించారు. మంగళవారం ఉదయం అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీలో డిపిఓ నాగరాజు నాయుడు పర్యటించి పంచాయతీ కార్మికులు చేపడుతున్న పారిశుద్ధ్య, చెత్త సేకరణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల పరిశుభ్రంగా తీర్చిదిద్దడం కోసం స్వర్ణాంధ్ర స్వచ్ఛ- ఆంధ్ర, స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. పంచాయతీలో ఎక్కడ వీధులలో చెత్తా,చెదారం లేకుండా గ్రీన్ గా ఉండేలా మొక్కలు పెంచి.. పంచాయతీని పరిశుభ్రతలో ముందంజలో నిలపాలని



పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. పంచాయతీలో ఇంటి పన్నులను వంద శాతం వసూలు చేసి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో పి దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, కక్కలపల్లి కాలనీ పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతు ల్లా, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల ఆధునీకరణపై హర్షం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని లైబ్రరీలను ఆధునీకరణ దిశగా తీసుకెళ్తామని రాష్ట్ర విద్యా,గ్రంథాలయాల శాఖ మంత్రి నారా లోకేష్ శాసన సభలో ప్రకటించడంపై రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి కె.జయరాం, బొజ్జె నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్ సింధూరరెడ్డిలు గ్రంథాలయాల అభివృద్ధికి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గ మాట్లాడుతూ రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో మోడల్ గ్రంథాలయాలను చేపడుతున్నామని, కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన "వన్ లైబ్రరీ - వన్ సబ్స్క్రిప్షన్" ను రాష్ట్రంలో పంచాయతీ గ్రంథాలయాలకు కూడా తీసుకెళ్తామని, దీంతో పాఠకులకు ఎ గ్రంథాలయంలో లో ఎ పుస్తకం ఉందో తీసుకొని చదువుకొనే అవకాశం ఉంటుందని మంత్రి ప్రకటించడం మంచి పరిణామన్నారు.ఇప్పటి వరకు ఉమ్మడి 13 జిల్లాలో పనిచేస్తున్న గ్రంథాలయాలను 26 జిల్లాలకు విస్తరింప చేస్తున్నామని తెలియజేశారు.

# గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన లేపాక్షి దుర్గాదేవి

**లేపాక్షి మేజర్ న్యూస్ :** ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనా శశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి. ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి మంగళవారం గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఆలయ కమిటీ చైర్మన్. కరణం రామా నందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహాశర్మ , శ్రీనివాస కుమార్ లు దుర్గాదేవి, వీరభద్రస్వామి లకు అభిషేకార్చనలు. నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు. మధ్యాహ్నం మహామంగళారతి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ పూజా కార్యక్రమంలో ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహామూర్తి,





పురావస్తు శాఖ సహాయకులు రాము, దేవాదాయ శాఖ మల్లికార్జున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజినల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

# ముఖ్యమంత్రి మాటగా మేము చెబుతున్నాం

**జిల్లాలో ఆర్డీటీ సేవలు కొనసాగుతాయి**
**మంత్రి లోకేష్ తో భేటీ అనంతరం జిల్లా ఎమ్మెల్యేలు**
**ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ జరుగుతుందని మంత్రి లోకేష్ హామీ**



**రామగిరి మేజర్ న్యూస్** అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలకు ఎటువంటి ఆటంకం ఉండబోదని.. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటగా మేము చెబుతున్నామని.. అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ ను జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా కలిశారు. మంత్రి సవిత, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, దగ్గుపాటి ప్రసాద్, సురేంద్ర బాబు, ఎంఎస్ రాజు, గుమ్మనూరు జయరాంలు లోకేష్ తో భేటీ అయ్యారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కాకపోవడం వలన తలెత్తుతున్న ఇబ్బందులు గురించి మంత్రి లోకేష్ కు వివరించారు. అలాగే దీనిపై ప్రజల్లో ఆందోళనగా ఉందని.. చాలా మంది రోడ్డెక్కి నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. ఆర్డీటీని కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిపై కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నాయని.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు లోకేష్ వెల్లడించారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మంత్రి సవిత, కాలువ మాట్లాడుతూ ఆర్డీటీ సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ సంస్థకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ జిల్లాకు ఆర్డీటీ అందిస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవన్నారు. ఆ సంస్థ ద్వారా కొన్ని లక్షల మంది బ్రతుకుతున్నారన్నారు. అందుకే ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం కూడా సీరియస్ తీసుకుందన్నారు. ఆర్డీటీ సమస్యపై ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## ఘనంగా పోషణ మాసోత్సవాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉమామహేశ్వర్ నగర్ అంగన్వాడి సెంటర్ నందు మున్సిపాలిటీ టు సెక్టార్ సూపర్వైజర్ జే పద్మావతి మహిళా పోలీస్ సౌజన్య ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు సలహాలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో ఆట వస్తువులు సొంతంగా తయారు చేసుకోవాలని, వాటి ద్వారా పిల్లలకు చూపిస్తూ పిల్లలకు ఆట, పాట నేర్పించాలన్నారు. పోషణ మాసంలో భాగంగా లోకల్ అనగా స్థానిక ఉత్పత్తులు గురించి మన ఊరి వస్తువులకు మన దేశంలో మన ప్రాంతంలో తయారయ్యే వస్తువులను కొనుగోలు చేసి వాటిని ప్రోత్సహించాలని పిలుపునివ్వడం జరిగింది. బొమ్మలు తయారు చేసుకోవడం ఇతరుల సహాయం లేకుండా పనిచేసుకోవడం అవసరాలకు అనుకూలంగా నడుచుకోవాలని చెప్పడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో పేపర్, మట్టి, బట్టలు, కలప చెక్క రబ్బరు వంటి వాటితో చిన్నచిన్న బొమ్మలు అనగా మట్టి గుర్రం, ఎద్దు, పిచ్చుక వంటి వాటి బొమ్మలు కేంద్రంలో తయారు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ కోసం ఎంపిక శిబిరం ఏర్పాటు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : మండలంలోని రూరల్ మరియు అర్బన్ గ్రామంలోని పాఠశాలలో నమోదు పొందిన ప్రత్యేక అవసరాలు కలిగిన %ూ% – 18 వయస్సు గల వివిధ రకాల దివ్యాంగుల పిల్లలు కోసం వివిధ రకాలైన ఉపకరణాల పంపిణీ కోసం ఎంపిక శిబిరాన్ని ఈ నెల 24 అనగా నేడు డా ఎస్ ఆర్ కే ఎంపిఎల్ బాయ్స్ హై స్కూల్ నందు ఉదయం 9:30 నుండి 2:30 వరకు ఎస్ ఎస్ ఏ వారి ఆధ్వర్యంలో అలింకో వారి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందని ఏంఈఓ మస్తాన్ రావు తెలిపారు. కావున అందుబాటులో ఉన్నటువంటి సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలకు సమాచారాన్ని ఇవ్వవలసిందిగా కోరారు. సందేహాలు నివృత్తి కోసం ఫోన్ నెంబర్లు 7013048747, 9490979206 సంప్రదించాలన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ వినియోగదారులకు మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను గత ప్రభుత్వం లాగా ఎవరి ఫోటోలు వేయకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ అధికారిక ముద్రణ మాత్రమే వేసి స్మార్ట్ రేషన్ కార్డులను రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కనేకల్ పట్టణంలోని దిగివగేరి నందు స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమంను బెల్లీ జిలాన్ ఆధ్వర్యంలోనూ రేషన్ కార్డులను అర్హులైన వారి ఇళ్ల దగ్గరకు వెళ్లి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు అయినా 134 బూత్ కన్వీనర్ బెల్లీ జిలాన్, కే చంద్ర, జావిద్, వలి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మాపురం గ్రామంలో పోషణ మాసోత్సవాలు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో పోషణ మాసోత్సవం సిడిపిఓ పద్మావతి ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వ హించి ఈ కార్యక్ర మానికి అతిథులుగా ఎక్స్ ఎంపీటీసీ సువర్ణమ్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ పిల్లలలో ఊబకాయం రాకుండా ఇంటిలో వండిన ఆహారపదార్థాలు పెట్టాలని తల్లులకు తెలియజేశారు. వంటలు రాగి లడ్డు, రాగి రొట్టె, మునగాకు సెనగపిండితో పకోడీ, శనగపిండితో ఎగ్ పప్పు తయారుచేసి చూపించడమైనది. అంగడిలో దొరికే కురుకురే, చాక్లెట్లు, బిస్కెట్స్, తినిపించకూడదని తెలియజేశారు. చెక్కర ఉప్పు, నూనె పదార్థాలు ఎక్కువగా పిల్లలు కు పెట్టకూడదని, పండ్లు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా పెట్టాలని,వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉండాలని తెలియజేశారు. పిల్లలు చురుకుగా ఉండి, ఆరోగ్యంగా ఉండి, ఆటలు పాటలలో చురుగ్గా పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడి కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు, గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలు హాజరయ్యారు.

## ఘనంగా ఆర్పిఎఫ్ ఆవిర్భావ వేడుకలు

**- ఆర్పిఎఫ్ సిఐ నాగేశ్వరరావు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్పిఎఫ్ కార్యాలయంలో ఆర్పిఎఫ్ సిఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా ఆర్పిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా రైల్వే ప్రయాణికులతో రైల్వే భద్రత గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైల్వే శాఖకు ఎవరు కూడా దాడులు చేయరాదని, అలా చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. రైల్వేలో దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘాను ఉంచడం జరిగిందని, ప్రయాణికులు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెట్టుకోవడం వలన దొంగతనాలు, మోసాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైల్వే శాఖ చట్టపరంగా ప్రయాణికులకు భద్రతతో పాటు అన్ని చర్యలను కూడా తీసుకోవడం జరుగుతుందని, రైల్వే ప్రయాణం సుఖవంతమైన ప్రయాణం అవుతుందని తెలిపారు. రైల్వే ప్రయాణికులకు ఏదైనా సమస్యలు ఏర్పడినచో రైల్వే శాఖ అధికారులకు తెలపవచ్చునని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో అనాధలకు బ్రెడ్లు, పంపిణీ, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలోని 60మంది రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ నెల 20వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ తో పాటు ఎస్ఐ. కోటేశ్వరరావు, ఏఎస్ఐ. పుల్లయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి గౌరీదేవి అలంకారం



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో మంగళవారం కన్యకా పరమేశ్వరి దేవిని గౌరీదేవి అలంకారంలో అలంకరించారు. దసరా నవరాత్రులు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా, భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా ఈరోజు అమ్మవారిని శివుని అర్ధాంగి అయిన గౌరీదేవి రూపంలో తీర్చిదిద్దారు. పచ్చని చీర, ఆభరణాలతో గౌరీదేవిగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకోవడానికి ఆర్య వైశ్యులు తరలి వచ్చారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అలంకరణలో అమ్మవారిని దర్శించుకోవడం భక్తులకు కనుల పండువగా నిలిచిందని తెలిపారు.ఈ ప్రత్యేక అలంకరణలు దసరా వరకు కొనసాగుతాయని కార్యనిర్వాహకులు ముంటి మడుగు ప్రసాద్ తెలియజేశారు. భక్తులు భగవతిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## పిన్నదరిలో 25న ఉచిత మెగా వైద్య శిబిరం

**మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులతో ఆరోగ్య సేవల మహోత్సవం**

**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో, బెంగళూరు వైట్ ఫీల్డ్ లోని వైదేహి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ సహకారంతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో తాడిమర్రి మండలం, పిన్నదరి గ్రామ సచివాలయం ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతున్నదని సంస్కృతి సేవా సమితి ప్రతినిధులు మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ వైద్య శిబిరం 2025 సెప్టెంబర్ 25వ తేదీ గురువారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్, గుండె, రక్తపోటు, మధుమేహం, కీళ్ళు, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, న్యూరో సర్జరీ (వెన్నుముక నరాల సమస్యలు), ఇ.ఎన్.టి. వంటి విభాగాలలో ప్రముఖ నిపుణ వైద్యులు ప్రత్యేక వైద్యసేవలు అందించనున్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ సర్జరీ అవసరమున్న వారికి కూడా నిపుణుల సలహాలు అందించబడతాయి అని హరీష్ బాబు వివరించారు. అంతేకాకుండా ఈ శిబిరంలో ఈసిజి, ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బి.పి. ఆర్.బి.ఎస్. (రక్తంలో చక్కెర స్థాయి) పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వ హించబడతాయి. చికిత్స అవసరమయ్యే వారికి డా. ఎన్.టి.ఆర్. వైద్యసేవ %ం% ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా పూర్తిగా ఉచిత శస్త్రచికిత్స సౌకర్యం కల్పించ బడుతుందని ఆయన వెల్లడించారు. గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని లబ్ధి పొందాలని హరీష్ బాబు, సంస్కృతి సేవా సమితి ప్రతినిధులు కోరారు.

## పేకాట స్థావరంపై దాడి.. ఎనిమిది మంది అరెస్టు



కంబదూరు, మేజర్ న్యూస్ : స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ లోకేష్ కుమార్ కంబదూరు మండల కేంద్రంలోని రైల్వే బ్రిడ్జ్ సమీపంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఎనిమిది మందిని పట్టుకున్నారు. వారి నుండి 24 వేల రూపాయలు అమౌంట్ సీజ్ చేశారు. ఎన్నిసార్లు మండల ప్రజలకు పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని తెలియజేసినప్పటికీ, ఇలాంటి సన్నివేశాలు జరుగుతూనే ఉన్నాయి. రెండు మూడుసార్లు పేకాట మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పట్టుబడితే కచ్చితంగా శాఖా పరమైన చర్యలతో పాటు రౌడీ షీట్స్ ఓపెన్ చేస్తామని మండల ప్రజలకు తెలియజేశారు.

# ఆర్డిటి సంస్థను రక్షించుకునే బాధ్యత మాది

**- ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**ఆర్డిటి సమస్యపై ఎలాంటి ఆందోళన వద్దు**

**ఆర్ డి టి సమస్య పరిష్కారం కోసం మంత్రిని కలిసిన ప్రజా ప్రతినిధులు**

**ఆర్డిటి సమస్య పరిష్కరిస్తామని నారా లోకేష్ హామీ - ఎమ్మెల్యే సురేంద్రబాబు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** ఆర్డిటి సంస్థను రక్షించుకునే బాధ్యత మాది అని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, సవితమ్మను, అనంతపూర్ ఆర్ డి టి సంస్థ సమస్యను వారి దృష్టికి అమరావతిలో మంత్రుల కార్యాలయంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు, పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెస్ రాజు, గుమ్మనూరు జయరాం, బండారు శ్రావణి దగ్గుపాటి వెంకట ప్రసాద్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఆర్డిటి సమస్యపై సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ కలవగా కచ్చితంగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆర్డిటి విషయంపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో ఆర్డిటి విషయంపై కేంద్రంతో అధినాయకులు నిరంతర సంప్రదిపులు జరుపుతున్నారని ఆయన తెలిపారు. అనంతపురం జిల్లాలోని ఆర్ డి టి సంస్థను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోమని, సమస్యను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ముందుకొచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మబ్బు పెట్టి, రెచ్చగొట్టే విధానాన్ని మానుకోవాల న్నారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి అభివృద్ధిని అడ్డుకుంటే మరొకసారి ప్రజలు మీకు గుణపాఠం చెబుతారని అన్నారు. ఆర్డిటి సమస్య కోసం మంత్రులు, కేంద్ర మంత్రులు, శాసనసభ్యులు, అందరూ సేవ్ అనంతపూర్ సేవ్ ఆర్డిటి అనే నినాదంతో ఏకతాటిపై ఉన్నామని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. త్వరలో అనంత ప్రజలకు ఆర్ డి టి సమస్య పరిష్కరించి శుభవార్తను అందజేస్తామని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గాయత్రి దేవి అలంకారంలో... ఉరగాద్రి చౌడేశ్వరి దేవి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో కొండ దిగువన కొలువైన ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్, ఫౌండర్ కొత్త శరత్ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు ఆశ్వయుజ శుద్ధ విదియ మంగళవారం వేకువ జామునే ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారికి విశిష్ట పూజలు జరిపారు. ఉరగాద్రి చౌడేశ్వరి మూలమూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి గాయత్రి దేవి రూపంలో కొలువు దీర్చారు. అనంతరం గాయత్రి దేవి రూపంలో కొలువైన ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారికి పంచామృతాభిషేకం, విశిష్ట అర్చనలు, విశేష పూజలు జరిపారు. తదుపరి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. దసరా నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఆలయ ప్రాంగణం విద్యుత్తు దీపాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ చైర్మన్ కొత్త శరత్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దేవాంగుల ఆరాధ్య కులదైవం గాయత్రి దేవి అలంకారంలో ఉన్న ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు భక్తులు చౌడేశ్వరి దేవిని దర్శించుకుని, అమ్మ ఆశీర్వచనం తీసుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## చిన్న ముష్టూర్ లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఉద్యాన పంటలు, బహువార్షిక పంటలైన మామిడి, చీని, జామ, సపోటా పంటల వివరాలను తప్పనిసరిగా ఈ పంటలో నమోదు చేయించుకోవాలని ఏవో రామకృష్ణుడు రైతులకు సూచించారు. మండల పరిధిలోని చిన్న ముష్టూర్ లో మంగళవారం ఏవో ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ రైతులు సాగుచేసిన కంది పంట పొలాలను పరిశీలించి పంట ఆరోగ్యవంతంగా ఉన్నట్లు గుర్తించారు. రైతులకు నీమాస్త్రం తయారు చేయు విధానంపై అవగాహన కల్పించారు. తాజా ఆవు పేడ రెండు కిలోలు, దేశి ఆవు మూత్రం 10 లీటర్లు, నీరు 200 లీటర్లు బాగా దంచిన వేపాకులు 10 కిలోలు పై తెలిపిన పదార్థాలన్నీ 200 లీటర్ల డ్రమ్ములో వేసి బాగా కలియ తిప్పాలని చెప్పారు. 48 గంటలపాటు మరగపెట్టి గోనె సంచి తో కప్పి ఉంచాలని తెలిపారు. రోజుకు రెండుసార్లు ఉదయం, సాయంత్రం రెండు నిమిషాల పాటు కుడి వైపునకు కలియ తిప్పాలన్నారు. 48 గంటల తర్వాత పల్చటి గుడ్డతో వడపోసుకోవాలని గుర్తు చేశారు. నీమాస్త్రం ఉపయోగించే విధానాన్ని వివరిస్తూ ఈ ద్రావణాన్ని నీటిలో కలపకుండా నేరుగా పంటలపై సాయంత్రం పూట పిచికారి చేయాలన్నారు. ఈ ద్రావణాన్ని తయారుచేసిన నెల రోజుల లోపు వాడుకోవడం మేలన్నారు. రైతులకు నీమాస్త్రం ఉపయోగాలను తెలుపుతూ రసం పీల్చే పురుగులు, ఇతర చిన్న చిన్న పురుగులు, పురుగులు పెట్టిన గుడ్లను పొదగనివ్వకుండా నివారిస్తుందని చెప్పారు. నీమాస్త్రం 200 లీటర్లు ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఈ నెల 30వ తేదీ లోపు ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ వెంకటనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో, మారెమ్మ ఆలయంలో, బెలుగుప్ప తాండలోని దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో పూజలు అందుకున్నారు. శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజు మంగళవారం అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి హోమాలు అనంతరం అమ్మవారికి శ్రీ గాయత్రి దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. విజయదశమి వరకు అమ్మవారికి రోజు ఒక్క అలంకరణ తో దుర్గామాత పూజలు అందుకుంటారనీ, పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.

## ప్రత్యేక వైద్య శిబిరాలపై మహిళలకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న ముష్టూర్ ఉప కేంద్రంలో డాక్టర్ పావని మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాలపై అవగాహన కల్పించారు. గర్భవతులు, మహిళలు, వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలకు సోకే క్యాన్సర్ వ్యాధులు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు,తెదేపా నాయకులు నెట్టెం మాధవ్ సాయి, మాదినేని రవి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బి రాజశేఖర్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మారెమ్మ జాతర

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలువ భరత్**



**కణేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండల కేంద్రంలో శ్రీ మారెమ్మ దేవస్థానం నందు మారమ్మ జాతర మంగళవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే కాలువ తనయుడు కాల్వ భరత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రసాదం వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, బూదిగుమ్మ గోపాల్, అనిల్, వెంకటేశులు చౌదరి మరియు చంద్రశేఖర్ గుప్తా, కలేకుర్తి లాలెప్ప, గుడి గుండ్ల గంగాధర పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి దేవి అలంకారంలో తగ్గు పర్తమ్మ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో వెలిసిన తగ్గుపర్తమ్మ శ్రీ దుర్గా దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తగ్గుపర్తమ్మ అమ్మవారికి తెల్లవారు జాము నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని అందంగా అలంకరించి శ్రీ గాయత్రి దేవి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం వచ్చిన భక్తులు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## మండల స్థాయి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శిక్షణ తరగతులు ఏర్పాటు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశపు భవనంలో మంగళవారం గ్రామ పంచాయతీల అభివృద్ధి, పురోగతి, మెరుగుదల వంటి అంశాల పట్ల మండల స్థాయి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శిక్షణా తరగతుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సూచిక ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిడిఓ లీలావతి భాయి, ఏవో తిప్పయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## వాల్మీకి సర్కిల్లో పది అడుగుల వాల్మీకి కాంస్య విగ్రహం ఏర్పాటుకు సిద్ధం

**ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**ప్రతిభావంతులతో తెల్లని మౌల్డ్ వాల్మీకి విగ్రహం రూపొందిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వాల్మీకి సర్కిల్లో పది అడుగుల వాల్మీకి కాంస్య విగ్రహం ఏర్పాటుకు సన్నద్ధమవుతుంది. పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి తన సొంత నిధులతో వాల్మీకి సర్కిల్లోని విగ్రహ ఏర్పాటుకు ప్రతిభావంతులైన శిల్ప కళాకారుడు ప్రసాద్ తో రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఈ ప్రముఖ శిల్పకళాకారుడు రాష్ట్రంలో 50 అరడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం, ఉమ్మడి జిల్లా పుట్టపర్తిలో 108 అడుగుల బాబా విగ్రహం రూపొందిస్తున్న ప్రముఖ శిల్పి కళాకారుడు ప్రసాద్ తో ఎమ్మెల్యే సురేంద్రబాబు తానే స్వయంగా బాధ్యతగా విగ్రహ ప్రతిష్టకు అన్ని తానే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుండి పేర్కొన్నారు. కళ్యాణదుర్గం పట్టణ అభివృద్ధికి, ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు పాటుపడుతున్నాడనే ఇదే ఒక నిదర్శనమని పేర్కొన్నారు.



# వేద గాయత్రీ మాత పాహిమాం పాహిమాం..





## వివిధ రూపాల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన అమ్మవారు..


### అనంతనగరంలో శోబిల్లుతున్న ఆధ్యాత్మికత..

### ముత్యాలమ్మ దేవాలయంలో చండీ హెూమం నిర్వహణ

వేద గాయత్రీ మాత పాహిమాం.. పాహిమాం అంటూ భక్తజనం శరణ ఘోషతో వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం నగరంలోని పలు దేవాలయాల్లో అమ్మవారు భక్తులకు వివిధ రూపాల్లో దర్శన భాగ్యం కల్పించారు. ఆధ్యాత్మిక శోభతో అనంతనగరం విరాజిల్లుతోంది. హెచ్ ఎల్ సి కెనాల్ వద్దనున్న కొల్హాపూర్ మహాలక్ష్మి దేవాలయంలో అమ్మవారు గాయత్రి మాతగా దర్శనమిచ్చారు. బెంగళూరు రోడ్డు శారద నగర్ లోని శివ బాలయోగి ఆశ్రమంలో అమ్మవారు గజలక్ష్మి రూపంలో దర్శనం ఇచ్చారు. హెచ్ఎల్సి కాలనీ లో కొలువైన ముత్యాలమ్మ గాయత్రి మాతగా దర్శనమివ్వగా.. మంగళవారం చండీ హెూమం నిర్వహించారు. అలాగే వివిధ దేవాలయాల్లో అమ్మవారు వివిధ అలంకరణలో దర్శనం ఇవ్వగా.. ఆయా దేవాలయ కమిటీలు భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించాయి.




అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి













## కొత్తూరు, పాతూరు అమ్మవారి శాలలో ప్రత్యేక అలంకరణలో కొలువుతీరిన అమ్మవారు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కొత్తూరు, పాతూరు అమ్మవారి శాలలో వాసవి మాత భక్తులకు నయన మనోహర రూపంలో దర్శనం ఇచ్చింది. పాతూరులో కాత్యాయనీ దేవి మూకాంబిక దేవిగా దర్శనం ఇవ్వగా.. కొత్తూరులో అనంత పద్మనాభ స్వామి , అమ్మవారుగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పాతూరు, కొత్తూరు అమ్మవారి శాలల ఆర్యవైశ్య కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

## ఆర్డిటికి ఎఫ్ సిఆర్ఏ రెన్యూవల్ కు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీల చొరవ అభినందనీయం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో 56 సంవత్సరాలుగా పేద ప్రజలకు విశేష సేవలు అందించిన ఆర్డిటి సంస్థకు ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ కోసం ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీల కృషి అభినందనీయమని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీ ఆర్ దాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రసంగిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదలు, ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలకు ఆర్డిటి వరమని, ఆ సంస్థ అందించిన సేవలను గణాంకాలతో సహా వివరించడం మంచి పరిణామన్నారు. ఆర్డిటి ఎఫ్ సి రెన్యువల్ విషయంపై గతంలో రాష్ట్ర ప్రతినిధి బృందం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిందనీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాసిన ఇంతవరకు ఏం మేరకు కదలిక వచ్చింది అనేది అర్థం కాని పరిస్థితుల్లో ఉందని తెలిపారు. అయితే ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ పై రాష్ట్ర అసెంబ్లీ సభ ద్వారా తీర్మానం చేసి కేంద్రానికి పంపుదామని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రతిపాదన చేయడం హర్షనీయమని దాస్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యేలు సింధూర రెడ్డి , ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణి శ్రీలు ఆర్డిటి కు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆందోళన వద్దు అని ప్రకటించడంపై జిల్లా ఎస్సీ ,ఎస్టీ అఖిలపక్ష పొలికేక కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు దాస్ తెలిపారు.

## పని గంటల పెంపు ఆమోద బిల్లును ఉపసంహరించుకోవాలి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కార్మికుల తో రోజువారీ పని గంటలను 10 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును ఉపసంహరించుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి ఐఎంఎల్ డిపో వద్ద హమాలీలతో కలిసి నిరసన తెలిపారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి రామాంజనేయులు మాట్లాడుతూ 8 గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా మారుస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1920వ సంవత్సరంలో స్వాతంత్ర పోరాటంలో 8 గంటల పని దినం నినాదాన్ని మహాత్మా గాంధీతో పాటు వివిధ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, అప్పటినుంచే ఎనిమిది గంటల పనిదినం దేశాల్లో అమలు జరుగుతోందన్నారు. పని గంటల పెంపు నిర్ణయాన్ని రద్దు చేయాలని, లేకుంటే అన్ని రంగాల కార్మికులతో కలిసి ఈ సమస్యపై పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మోహన్ రెడ్డి, రాజు పుష్పరాజు,నాగార్జున, మారుతి, మోహన్ బాబు, పెద్దన్న,నల్లప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల పాతబకాయలు వెంటనే చెల్లించాలి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన పాత బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ఏపీ ప్రైమరీ టీచర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం కోరారు. సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పిఆర్సి, డి ఎ అరియర్స్, ఈ ఎల్ ఇప్పటికి పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెరుగైన పిఆర్సి తో పాటు పాత బకాయిలు కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చినా.. ఇప్పటివరకు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయుల్లో తీవ్ర నిరాశ కలిగిస్తుందన్నారు. ఉద్యోగుల న్యాయపద్యమైన హక్కులను వాయిదా వేయడం తగదని, అన్ని బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆప్టా నాయకులు డిమాండ్ చేశారు.

# పేదలకు వైద్య విద్యను దూరం చేసిన పాపం వైకాపాదే..

### - శాసనసభలో కాలవ శ్రీనివాసులు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** పేదలకు అందాల్సిన ఉచిత వైద్య విద్యను ఖరీదైన వ్యవహారంగా మార్చిన పాపం నాటి వైకాపా ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో మంగళవారం ఆయన వైద్యరంగంపై మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో సీట్ల కేటాయింపు ఏ విధంగా ఉండాలన్న దానిపై వైకాపా ప్రభుత్వం 19 జూలై 2023న జీవో నెంబర్ 108 విడుదల చేసిందని గుర్తు చేశారు. పేదలకు దక్కాల్సిన సీట్లను ఎన్నారై, ఇతర కోట పేరుతో రూ.20లక్షలకు, రూ.12 లక్షలకు పెంచినది నిజం కాదా..? అని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం 17కొత్త వైద్య కళాశాలను ప్రారంభించినట్లు గొప్పలు చెప్పుకుంటున్న ఆ పార్టీ నేతలు నేటికీ అనేక ప్రాంతాల్లో పునాది, మొండి గోడల దశలకే పరిమితమైన వాటిని చూసి సిగ్గుపడాలన్నారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన బాపట్ల, అమలాపురం వైద్య కళాశాలలు పునాది దశలోనే ఉన్నాయన్నారు. అలాగే రాయలసీమ ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన ఆదోని, మదనపల్లి, పెనుకొండల్లో ఏ ఒక్కటి పూర్తి కాలేదని సూచిస్తూ వాటి ఫోటోలను ప్రదర్శించారు. నేటికీ పూర్తికానీ భవనాలను ప్రారంభిం చేసినట్టు బల్లగుద్ది మరీ అబద్ధాన్ని నిజమని ఎలా చెప్పుకుంటారని నిలదీశారు. తమ సొంత పత్రిక, టీవీ ఛానల్ ద్వారా పదేపదే అబద్ధాన్ని నిజమని నమ్మించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. యువకుడు రాష్ట్రానికి మంచి చేస్తారని ఎంతో విశ్వాసంతో ఆయనకు 2019 ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అన్ని రంగాల్లో విధ్వంసం సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని విధాల నష్టపోయిన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా తీసుకెళుతొందన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయటానికి బలమైన అడుగులు వేస్తుందన్నారు. పెరుగుతున్న రోగుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ వైద్యాలయాల్లో మందులు, మౌళిక వసతుల కల్పన, సిబ్బంది అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు 17 వైద్య కళాశాలలను ప్రారంభిస్తే, అందులో ఆరు ప్రభుత్వ రంగంలోనే ఉన్నాయన్నారు. అత్యంత వెనుకబడ్డ అనంతపురంలో 2000 సంవత్సరంలో ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే తెలంగాణలో ఏడు వైద్య కళాశాలలను ప్రారంభింపజేశారని వివరించారు. ఐతే ఇప్పటి వరకు ఒక్కటి కూడా ఆయన ప్రారంభించలేదని వైకాపా దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంటే... వైకాపా అధినేత జగన్ సహా ఆపార్టీ నేతలు ప్రజల్లో వ్యతిరేకత భావాన్ని కల్పించడానికి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కూటమి మంచి పాలన గురించి అనునిత్యం ప్రచారం చేసుకోకపోతే ప్రమాదకరమైన సంకేతాలు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి కనిపిస్తోందని కాలవ వివరించారు.

## వెల్డన్ సుంకర రమేష్..

### - జాతీయ ఉత్తమ రక్తదాత అవార్డు రావడం హర్షనీయం..

### - అభినందించిన చిరంజీవి ఐ అండ్ బ్లడ్ క్యాంప్ జనరల్ మేనేజర్ రవణం స్వామి నాయుడు




అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : వెల్డన్ సుంకర రమేష్.. మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో రక్తదాతగా జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు పొందడం హర్షణీయమని చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ రవణం స్వామి నాయుడు అభినందించారు. మంగళవారం హైదరాబాదులోని చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ లో రక్తదానంలో అత్యున్నత ప్రతిభను చాటి ఢిల్లీలో ఉత్తమ రక్తదాత గా జాతీయ అవార్డును సొంతం చేసుకున్న అనంతపురం యువకుడు సుంకర రమేష్ చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ రవణం స్వామి నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామి నాయుడు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జీవితకాల సభ్యుడిగా, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడిగా సుంకర రమేష్ అనంతపురం జిల్లాలో విశేష సేవలందిస్తున్నారు. తాను చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో స్వయంగా 10 సార్లు రక్తదానం చేసి ఇప్పటివరకు 54 సార్లు స్వచ్ఛంద రక్తదానం చేసి, ఉచిత రక్త వర్గీకరణ శిబిరాలను నిర్వహించడం జరిగింది.

## నిరుద్యోగ సమస్యలు పరిష్కరించండి - ఏఐవైఎఫ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల హామీలు తక్షణమే నెరవేర్చాలని డి ఆర్ ఓ మాలోలకు ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాస్ మంగళవారం వినతి పత్రం అందజేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రత్యేక నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుద్యోగ పరిస్థితి తీవ్ర స్థాయికి చేరినప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేసి వెంటనే భర్తీ చేయాలి.నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందించాలన్నారు. ఎస్, ఎస్ టి బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి, విద్యార్హత ఆధారంగా వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర అశోక్,కన్నా,తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఓ జి సినిమా విడుదల సందర్భంగా సుగురు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



హిందూపురం మేజర్ న్యూస్:- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా పట్టణంలో జనసేన పార్టీ నాయకుడు ఆ కుల ఉమేష్, హిందూపురం మండల అధ్యక్షుడు చక్రవర్తి (చక్రి) ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ అభిమానులు 'ఓజీ' సినిమా ప్రీమియర్ షోను ఘనంగా నిర్వహించను న్నరు. ఈ సందర్భంగా వారు బుధవారం ఉదయం సుగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టునున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన కూటమి నాయకుడు పాల్గొని విజయవంతం చేయాలని చక్రి ఒక ప్రకటనలో కోరారు.

## మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం దేశం ఆరోగ్యంగా ఉంటుంది

తాడిపత్రి, మేజర్ న్యూస్:మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం,దేశం ఆరోగ్యంగా ఉంటుంది అని బిజెపి నాయకులు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో( వంద పడకల ఆసుపత్రి) స్వస్థ్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యులు, కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జంగం రెడ్డి అంకాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళల సంరక్షణ ధ్యేయంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చవ్వా రంగనాథ్ రెడ్డి, సింగిరి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు అమరవాణి,పట్టణ అధ్యక్షుడు చెన్నా రంగనాయకులు, పట్టణ కార్యదర్శులు జూటూరు ఓబిరెడ్డి, వెంకటసుబ్బయ్య, బోగతి భీమలింగేశ్వర్ రెడ్డి, జూటూరు సంజీవరెడ్డి, దిడిగుండ్ల ఓబులేసు( వంశి), గుండాల రంగా,ఈశ్వరయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో రాయితీ జిప్సం, క్రిమిసంహారక మందులు - ఏడిఏ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం వ్యవసాయ డివిజన్ మండలాలలో రైతులకు రాయితీతో జిప్సం, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉన్నాయని ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిప్సం 50 కేజీల బస్తా పూర్తి ధర రూ.267 ఉండగా ప్రభుత్వ రాయితీ పోను రైతులు రూ.187లు మాత్రమే ఒక బస్తా జిప్సం ప్యాకెట్ కు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పంటల సాగుకు అవసరమైన క్రిమిసంహారక మందులు కూడా మండల వ్యవసాయ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని, మండల ఏవోలను సంప్రదించి తీసుకెళ్లాలని రైతులకు ఏడిఏ తెలియజేశారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను కలిసిన మండల అధ్యక్షుడు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ను మంగళవారం రాష్ట్ర బిజెపి కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షులు వీరాంజనేయులు కలిశారు. సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడికి వివరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్.. ఎస్సై

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండలంలోని టేకు లోడు అటవీ ప్రాంతం లో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని దాడి చేసి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మునీర్ అహ్మద్ తెలిపారు. చుదర్ల నుండి రూ.10,500 నగదు, ఎనిమిది ద్విచక్ర వాహనాలు పట్టుబడ్డాయని, జూదరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి మండల కన్వీనర్ నివాళులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వైకాపా కార్యకర్త భార్గవ (35) తన నివాసంలో అనారోగ్యంతో మృతి చెందారని బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి మృతుని స్వగృ హానికి వెళ్లి భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మృతుడి కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని హామీనిచ్చారు. వెంకట్ రెడ్డి, కళ్యాణ్, అశోక్, అంజిరెడ్డి తదితరులున్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, హేమవతి హింజెర సిద్ధేశ్వర స్వామి అన్నదానసోహ నిర్వాహకుడు పాల్యం తిప్పే స్వామి వారి కుటుంబ సభ్యులకు అందించాల్సిన రేషన్ స్మార్ట్ కార్డును స్థానిక వెటర్నరీ అసిస్టెంట్ శ్రీధర్ కూటమి నాయకులతో కలిసి ఆయనకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సకాలంలో ప్రతి ఒక్క రేషన్ కార్డు లబ్ధిదారులకు స్థానిక తాసిల్దార్ లక్ష్మీనరసింహ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డు లను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు, న్యూ రేషన్ స్మార్ట్ కార్డు లబ్ధిదారులు నాగోజమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రభాకర్, నాయకులు వార్డ్ మెంబర్ గిరీష్, మాజీ డీలర్ గంగప్ప, హనుమంత, గోవిందరాజు, గోపాల్, వీఆర్ఏ భూతరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డీటీ సంస్థకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది..

### - సమావేశంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర, మేజర్ న్యూస్: ఆర్ డి టి సంస్థకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. వెలగపూడి లోని ఏపీ సచివాలయం వద్ద మంగళవారం అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద ఉమ్మడి అనంతపురంజిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురంజిల్లాకు ఒక వరమని. దాదాపు 4వేల గ్రామాల్లో సేవలు అందిస్తోందన్నారు. ఉమ్మడి జిల్లాలోని . 70వేల ఇళ్లు పేదలకు నిర్మించి ఇచ్చిందన్నారు.. అనంతపురంజిల్లాను హార్టీకల్చర్ హబ్ గా మార్చిన ఘనత ఆర్డీటీ సంస్థకే దక్కుతుందన్నారు. పేద కుటుంబాల నుండి వచ్చిన పిల్లలను ఇతర రాష్ట్రాలు, దేశ విదేశాలలో వారిని ఆర్డిటి సంస్థ చదవిపిస్తోందన్నారు. జిల్లాలోని బత్తలపల్లి, కనేకల్లు, కళ్యాణదుర్గం, అనంతపురం వంటి ప్రాంతాలలో 600పడకల ఆసుపత్రులను ఏర్పాటుచేసి రాయలసీమలోని ఇతర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలను ఉచితంగా అందిస్తోందన్నారు. ఆర్ డి టి సంస్థ . ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకుంటే గత ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. నేడు ఆ నెపాన్ని కూటమి ప్రభుత్వంపై నెట్టేందుకు వైసీపీ నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారన్నారు. ఆర్డీటీకి ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ సాధించి ఆ



సంస్థను నిలబెట్టేవరకు ప్రభుత్వం తరపున కృషి చేస్తామన్నారు.. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆర్డీటీకి ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ కచ్చితంగా చేయిస్తామని . ఈ విషయాన్ని మంత్రి లోకేష్ ప్రధాని దృష్టికి కూడా తీసుకెళ్లి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.. రెన్యూవల్ వచ్చే వరకు కూటమి ప్రభుత్వం ఆర్డీటీకి అండగా నిలుస్తుంద న్నారు. ఉమ్మడి అనంతపురంజిల్లా ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కూటమి నాయకులు ఆర్డీటీ సంస్థను నిలబెట్టడం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నామన్నారు. ఆర్డీటీ సంస్థను కాపాడి ఆ సంస్థకు పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని, మంత్రి నారా లోకేష్ జిల్లా ప్రజలకు చెప్పారని, ఖచ్చితంగా ఆర్డీటీ సంస్థను కాపాడుకుంటామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమడ 30 పడకల ఆసుపత్రి నందు వివిధ రకాల అనా రోగ్యాలు గురైన వారికి వైద్య శిబిరం నిర్వ హించి, రోగులను పరీక్షించినట్లు డాక్టర్లు వివరించారు. ఈ కార్య క్రమానికి జిల్లా ఆసుపత్రుల సమన్వ య అధికారి డాక్టర్ మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులను ఆస్పత్రి సిబ్బంది, మహిళా రోగులకు సంబంధిం చి జబ్బులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి మహిళా వైద్య నిపుణురాలు డాక్టర్ అస్రరున్నిసా, డాక్టర్ నందిని , డాక్టర్.దీప్తి , డాక్టర్ మహేష్ , డాక్టర్ అమృతవల్లి, చిన్న పిల్లల వైద్య నిపుణు లు డాక్టర్ సాయి కుమారు, దంత వైద్య నిపుణులు డాక్టర్ వివేక్, రామంజి నేయులు (సి.హె చ్.ఓ), రామచంద్ర (హెల్త్ ఎడ్యుకేటర్) ఆశ వర్కర్లు , సంబంధిత ఆసుపత్రి సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ కాలనీ పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టాలి - సిపిఎం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు.సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో డ్రైనేజీ సమస్యపై స్థానిక సర్పంచ్, అధికారులు అడిగితే పంచాయతీ కార్మికులు తక్కువగా ఉన్నారని చెబుతున్నారని, కాలనీలలో అక్కడక్కడ రాత్రి వేళల్లో పడకపోవడంతో.. చీకటి మయంగా మారాయని, సమస్య పరిష్కరించకుండా ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారని విమర్శించారు. పంచాయతీలోని మహదేవ్ నగర్, గణేనాయక్ కాలనీ, లీలమ్మ కాలనీ, ముత్యాలమ్మ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు, అభివృద్ధి పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రావుకు సిపిఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్ మసూద్ వలి, నగర కమిటీ వెంకట నారాయణ, ఇర్ఫాన్, జీవరత్నం పార్టీ సభ్యులు వెంకటప్ప, రాము, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసం చేసిన అగ్రిగోల్డ్ ప్రహరీ గోడను నిర్మించండి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవ రెడ్డి



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల.పరిధిలోనికమ్మూరు వద్దఅగ్రిగోల్డ్ వెంచర్లో నిర్మించిన ప్రహరీ గోడ. మరియు సెక్యూరిటీ రూమ్ ను కొందరు వ్యక్తులు ధ్వంసం. సేసారని. వాటిని తిరిగి యాదవిధిగా నిర్మించాలని మంగళవారం తహసీల్దార్ కార్య లయం లో తహసీల్దార్ మహబూబ్ భాష కు సిపిఐ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు బి కేశవ రెడ్డి. అగ్రిగోల్డ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వర లు వివరించారు వెంచర్ లేకపోవడం తో అసాంగిక కార్య కలాపాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ జిల్లా అధ్యక్షులు నారాయణప్ప సభ్యుల శ్రీరాములు సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర . సహాయ కార్యదర్శి మలరాయుడు. రైతు సంఘము మండల. కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

## స్కంద మాతగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దసరా ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం అనంతపురం శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి దేవాలయం మూల విరాట్ లకు పసుపు కుంకుమ, ఉత్సవ విగ్ర హాలకు స్కంద మాత అలంకారం చేసినట్లు ఆలయ ప్రెసిడెంట్ అంబటి పణి రాజు, సానే వెంకట కృష్ణారెడ్డి, బయన్న గారి ఐద్రి , తిరువీధుల జగదీష్, భూపాలం కిషోర్, జయం ప్రకాష్, సంతోష్, పట్టు చీరల రంగనాథ్ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.



## వైసిపి రాష్ట్ర మైనారిటీ విభాగ జాయింట్ సెక్రెటరీ ఎస్ఎం ఫారూక్‌కు ఘన సన్మానం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ టిఎన్ దీపికమ్మ సూచనల మేరకు ఇటీవల రాష్ట్ర మైనార్టీ విభాగ జాయింట్ సెక్రెటరీ గా నియమితులైన ఎస్ఎమ్ ఫారుక్ ను పూలకుంట గ్రామ వైసీపీ నాయకులు బాబవలి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సూర్య మోహన్, వార్డ్ ఇన్చార్జిలు అయూబ్ బేగ్, ఆసిఫ్ ఖాన్, డిష్ చాంద్, అంబేద్కర్ నవీన్, నాయకులు సల్మాన్, జంగం చందు, షేక్ బాబాజాన్, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



లేపాక్షి మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలు మేరకు లేపాక్షి లో అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి కార్యకర్త బోయనారాయణప్పకు. స్థానిక టిడిపి నాయకులు రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, గోవిందు, మంజు తదితరులు కార్యకర్త కుటుంబానికి తమవంతుగా పదివేల రూపాయల నగదును అందించి నివాళులు అర్పించారు. నారాయణప్ప కుటుంబన్ని ఓదార్చి, ఆర్థిక సహాయంను. ఈ కార్యక్రమంలో షేక్షావలి, హెూటల్ బసవరాజు, ఎన్ ఆర్ నాగరాజు, ఎన్.బి.కె మూర్తి పాల్గొన్నారు.

## నాగేంద్రకు శవయాత్ర నిర్వహించిన కమిటీ సభ్యులు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి సభ్యుడు నాగేంద్ర సోమవారం ఆకస్మిక మృతి చెందడంతో ఆ మృతి విషయం తెలిసిన వెంటనే శ్రీ సత్యసాయి అనంతపురం జిల్లాలకు చెందిన ప్రబోధానంద సేవా సమితి సభ్యులు మంగళవారం కొత్తచెరువుకు చేరుకొని శివయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొత్తచెరువు సీకేపల్లి ఓబుల దేవర చెరువు మడకశిర ధర్మవరం తుంపర్తి ముదిగుబ్బ అనంతపురం గోరంట్ల ముదిరెడ్డిపల్లి తాడిపత్రి గుత్తి హిందూపురం కమిటీ సభ్యులు శివయాత్ర లో పాల్గొన్నారు.

## లారీ దగ్ధం



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఆటోనగర్ మెయిన్ రోడ్డులో ఆగి ఉన్న ఒక లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిందని పోలీసులు నిర్ధారించారు. మంటలు భారీగా వ్యాపించడంతో లారీ ఇంజన్ భాగం కాలిపోయింది. స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. స్థానికులు మంటలను అదుపులోకి తీసుకురావడానికి గంటల పాటు శ్రమించారు. అదృష్టవశాత్తూ, ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైకాపా బలోపేతానికి కృషి చేయండి



అమరాపురం మేజర్ న్యూస్ సెప్టెంబర్ 23: మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్య కర్తలు పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేయాలని మడకశిర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్య దర్శి వాగేష్ లు పిలుపునిచ్చారు. స్థానిక వైకాపా కన్వీనర్ త్రీలోక్నాథ్, ఎంపీపీ ఈరన్న, సీనియర్ నాయకుల సమక్షంలో వారు మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలోనూ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పార్టీ బలోపేతం తో పాటు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తనయుడురంజిత్ కుమార్, ఎంపీటీసీలు హనుమంతరాయ నారాయణ గౌడ్, మంజు, సర్పంచ్ గోవిందప్ప, సదానంద గౌడ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్, నాయకులు పేలుబండ ప్రసాద్, జీకే మూర్తి, ఏ. నారాయణ, జోగేంద్ర,ఆటో తిప్పయ్య, నబి రసూల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్డీటీ సంస్థకు సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్‌ల హామీ

**– ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



శింగనమల,మేజర్ న్యూస్ : ఆర్డీడీకి సంబంధించిన ఎఫ్.సి.ఆర్.ఏ. రెన్యువల్ విషయమై అనంతపురం ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విద్య,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కి విన్నవించారు. నేతలందరూ ఆర్డీటీ సంస్థ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ ఆర్డీటీని కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఆర్డీటీ గురించి ప్రత్యేక దృష్టి సారించినట్లు నారా లోకేష్ తెలియజేశారని తెలిపారు.త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఆర్డీటీని కలిసికట్టుగా కాపాడుకుందామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దశాబ్దాలుగా విద్య, వైద్యాన్ని పేదలకు అందిస్తున్న ఆర్డీటీని జిల్లా ప్రజా ప్రతినిధులమంతా ఐక్యమత్యంతో కాపాడుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రది స్తున్నట్లు తెలిపారు. వైసీపీ నేతలు రాజకీయ ఉనికి కోసం చేసే మోసపు చర్యల్ని ప్రజలందరూ గమనిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ పార్టీ అబద్ధాలకు నిలయంగా మారిందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఈ భేటీ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పెనుగొండ ఎమ్మెల్యే సవితమ్మ, రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ , మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ పాల్గొన్నారు.

### స్మార్టు రైస్ కార్డుల పంపిణీని

# అధికారులు తప్పకుండా పర్యవేక్షించాలి : జెసి



అనంతపురము కలెక్టరేట్ మేజర్ న్యూస్ : గతములో రేషను కార్డుదారులకు పంపిణీ చేయబడిన రేషను కార్డుల స్థానములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రొత్తగా స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందనీ, సంబంధిత అధికారులు తప్పకుండా పర్యవేక్షించాలి అని అనంతపురము జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏటిఎం కార్డు పరిమాణంలో కార్డు ముందు వైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, కుటుంబ పెద్ద చిత్రం, చౌక ధరల దుకాణం సంఖ్య, కోడ్ వంటి సెక్యూరిటీ ఫీచర్స్ తో కొత్త స్మార్ట్ రైస్ కార్డులను రూపొందించడమైనది. కోడ్ స్కాన్ చేస్తే, కుటుంబానికి సంబందించి తీసుకునే సరుకుల వివరాలన్నీ కనిపించేలా కార్డును రూపొందించడమైనది.అనంతపురము జిల్లా వ్యాప్తంగా అర్హులైన 6,57,828 రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రైస్ కార్డులు సెప్టెంబర్ నెల 15 వ తేది నుండి పంపిణి చేయబడుతున్నాయి. ఇప్పటివరకు 4,88,102 స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయడమైనది. 2025 జూన్ 30 వ తేది వరకు అర్హులైన లబ్దిదారులకు వచ్చినటువంటి 6,57,828 స్మార్ట్ రైసు కార్డులను ఈ మొదటి దశ లో పంపిణీ చేయబడుచున్నాయి. 2025 జులై 1 వ తేది నుండి సెప్టంబరు 30 వ తేదీ మధ్య అర్హత కలిగిన కార్డుదారులందరికి రెండవ దశలో పంపిణీ చేయబడతాయి. అదేవిధముగా, స్మార్ట్ రైసు కార్డుల పంపిణీ సమయములో సంబంధిత అధికారులు ఒక చోట కూర్చొని అందరు కార్డుదారులను ఒకే చోటకు పిలిపించి పంపిణీ చేయుచున్నారని, కొన్ని చోట్ల చౌక ధరల దుకాణ డీలర్లు , గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది చౌక ధరల దుకాణము వద్దకు కార్డుదారులను పిలిపించి, అక్కడే స్మార్ట్ రైసు కార్డులు పంపిణీ చేయుచున్నట్లుగా ఫిర్యాదులు వచ్చుచున్నవి. స్మార్ట్ రైసు కార్డులను కార్డుదారులకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా మాత్రమే పంపిణీ చేయవలయునని తెలిపారు.

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ నల్ల బ్యాడ్జీలతో నిరసన



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ(%ఝాఔజు జీూజ ాూ%) యొక్క పిలుపుమేరకు నేడు అనంతపురం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న వార్డ్ సచివాలయ ఉద్యోగులు నిరసన కార్యక్రమాల్లో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లెకాట్స్ తో నిరసన కార్యక్రమం భోజన విరామ సమయంలో నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ జేఏసీ నేతలు సుధాకర్. లక్ష్మీనారాయణ. మల్లికార్జున. సిరాల చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సీనియార్టీ లిస్టు విడుదల చేసి ప్రమోషన్లు ఇవ్వాలని అలాగే అరియర్స్ కల్పించాలని ప్రొఫెషన్ పిరియడ్ లో కన్సాల్ట్ డెటెడ్ పే కింది పనిచేసినందుకు గాను రెండు సంవత్సరాల తొమ్మిది నెలలకు కూడా నేషనల్ ఇంక్రిమెంట్స్ కల్పించాలని పేర్కొన్నారు. గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులకు రావాల్సిన ఆర్థికపరమైన అంశాలు అన్నీ కూడా వెంటనే చెల్లించాలని కోరడం జరిగింది. సచివాలయ ఉద్యోగులకు డోర్ టు డోర్ సేవలన్నీ కూడా పూర్తిగా తొలగించి ప్రభుత్వ విధులను పూర్తిస్థాయిలో ఒక నిర్దిష్ట జాబ్ చార్ట్ ప్రకారం నిర్వహించేలా చూడాలని ప్రభుత్వం జాయినింగ్ తేదీ ఆధారంగా ఆధారంగా ఐదు సంవత్సరాల పూర్తి అయిన వెంటనే బదిలీలు చేపట్టడం జరిగిందని, అలాగే జాయినింగ్ తేదీ ఆధారంగా ఆరు సంవత్సరాల పూర్తి అయిన ప్రతి ఉద్యోగికి కూడా %ూాూా% ఇంక్రిమెంట్స్ కల్పించాలని అలాగే ఆరు సంవత్సరాల పూర్తయిన ప్రతి ఉద్యోగికి కూడా ప్రమోషన్లు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులుందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డు తో నిరసన కార్యక్రమాలు పాల్గొని తమ యొక్క డిమాండ్లను స్లోగన్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు , రామకృష్ణ, కిషోర్, ఆదినారాయణ, నాగేంద్ర, శిరీష. మాధవి. సునీత.గిరి ప్రసాద్, సాయి ప్రతాప్, విజయ్. మల్లికార్జున రెడ్డి. విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.